జాతీయ తెలుగు దినపత్రిక

NIZAMABAD EDITION

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ | బుధవారం 11 నవంబర్ 2026 | సంపుటి : 16 | సంచిక : 245 | పేజీలు : 8 | వెల : 1/-

RNI No. TELTEL/2010/35558



శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా పాలన ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి



ఆర్థిక సవాలను దీటుగా ఎదుర్కొంటూ సంక్షేమాన్ని అమలుపరుస్తూ

370 మంది లబ్ధిదారులకు రూ.3.70 కోట్ల విలువైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

అంతర్జాతీయ బేస్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో ప్రతిభ చాటినా.. ఉద్యోగం, ఆర్థిక సాయం కరువు!

ప్రభుత్వాలు మారినా మారని పేద క్రీడాకారుడి బతుకులు..
ఆదుకోవాలని లోకని శేఖర్ వేడుకోలు

ఇందల్వాయి:(ప్రజా జ్యోతి) నవంబర్. 10 ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామానికి చెందిన లోకని శేఖర్ అంతర్జాతీయ స్థాయిలో బేస్‌బాల్ క్రీడలో ప్రతిభ కనబరిచి దేశానికి గుర్తింపు తీసుకొచ్చినప్పటికీ, నేటికీ ప్రభుత్వాల నుంచి తగిన ప్రోత్సాహం, ఉద్యోగం, ఆర్థిక సహాయం అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. 2018 నవంబర్ 20 నుంచి 24వ తేదీ వరకు మలేషియాలో నిర్వహించిన ఇంటర్నేషనల్ 2 యూపీఎం బేస్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో లోకని శేఖర్ పాల్గొని ప్రతిభ కనబరిచాడు. ఆయన క్రీడా ప్రతిభను గుర్తించిన అప్పటి 7వ బెటాలియన్ కమాండెంట్ ఎస్.వి. సాంబయ్య



తెలంగాణలో ప్రయాణికులకు గుడ్‌న్యూస్



- 86 బస్టాండ్లలో కొత్త సౌకర్యాలు!
- ప్రధాన బస్ స్టేషన్లలో మెరుగైన వసతులు
- ప్రత్యేక కంట్రోలర్లు, విచారణ కేంద్రాలు
- కొత్త సమయ పట్టికల ప్రదర్శన
- త్వరలో సీసీ కెమెరాల ఏర్పాటు

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కీలక చర్యలు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన బస్ స్టేషన్లలో రద్దీని సమర్థంగా నియంత్రించడంతో పాటు ప్రయాణికులకు అవసరమైన సమాచారాన్ని సులభంగా అందించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడమే లక్ష్యంగా బస్ స్టేషన్లలో వసతులను దశలవారీగా మెరుగుపరచాలని నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రతిరోజూ 5 వేల మందికి పైగా ప్రయాణికుల రాకపోకలు ఉండే 86 ప్రధాన బస్ స్టేషన్లను టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం గుర్తించింది. ఇప్పటికే ఈ బస్ స్టేషన్లలో ప్రయాణికులకు మెరుగైన సమాచార, ప్రసార సౌకర్యాలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రతి బస్ స్టేషన్‌లో ఒక ప్రత్యేక కంట్రోలర్‌ను - మిగతా 3లో



ఏఐ ఇంజనీరింగ్‌పై 3 నెలల కొత్త కోర్సు తెచ్చిన ఐఐటీ హైదరాబాద్

- వర్కింగ్ ప్రొఫెషనల్స్ కోసం సరికొత్త ఏఐ సర్టిఫికెట్ కోర్సు తెచ్చిన ఐఐటీ హైదరాబాద్
- ఫార్వర్డ్ డిప్లాయ్డ్ ఇంజనీరింగ్ పేరుతో 3 నెలల పాటు సాగనున్న ఆన్‌లైన్ శిక్షణ
- డిసెంబర్ 5 నుంచి ప్రారంభం కానున్న తరగతులు

కరీంనగర్‌కు నితిన్ నబీన్

లక్ష మందితో బీజేపీ మహా పాదయాత్ర
ఈ నెల 18న కరీంనగర్‌కు నితిన్ నబీన్ రాక
లక్ష మందితో మహా పాదయాత్రకు బీజేపీ ఏర్పాట్లు
బండి సంజయ్ నేతృత్వంలో కార్యక్రమ నిర్వహణ
గాంధీ సర్కిల్ నుంచి కమాన్ వరకు యాత్ర
పాదయాత్రలో పాల్గొననున్న రాంచందర్‌రావు





హైదరాబాద్

తెలంగాణలో పార్టీని మరింత బలోపేతం చేసి, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం దక్కించుకోవడమే లక్ష్యంగా బీజేపీ దూకుడు పెంచుతోంది. ఇందులో భాగంగా జాతీయ నాయకుల రాష్ట్ర పర్యటనలకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. తాజాగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ కరీంనగర్ పర్యటన ఖరారైంది. ఈ నెల 18న ఆయన నగరానికి రానున్నారు. ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ నేతృత్వంలో లక్ష మందితో భారీ పాదయాత్ర నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 'సర్' అంశంపై కాంగ్రెస్, ఇండీ కూటమి పార్టీలు రాజ్యాంగ సంస్థలపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని బీజేపీ ఆరోపిస్తోంది. ఈ ప్రచారాన్ని తిప్పికొట్టి ప్రజలకు వాస్తవాలు వివరించడమే లక్ష్యంగా పాదయాత్ర చేపడుతున్నట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. నితిన్ నబీన్ తొలిసారి కరీంనగర్‌కు వస్తుండటంతో కార్యక్రమాన్ని భారీ స్థాయిలో నిర్వహించాలని బండి సంజయ్ నిర్ణయించారు. గాంధీ సర్కిల్, వైశ్య భవన్ నుంచి టవర్ సర్కిల్ మీదుగా కమాన్ వరకు పాదయాత్ర సాగనుంది. ఇందులో నితిన్ నబీన్‌తో పాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు, బండి సంజయ్ పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి లక్ష మంది హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు బండి సంజయ్ వెల్లడించారు. దేశవ్యాప్తంగా కరీంనగర్ పేరు మారుమోగేలా మహా పాదయాత్ర నిర్వహిస్తామని చెప్పారు. పాదయాత్ర ఏర్పాట్లపై చర్చించేందుకు బండి సంజయ్ - మిగతా 3లో

రాజీవ్ రాజకీయాల్లోకి రావొద్దని వేడుకున్నా.. రాహుల్ విషయంలో అడ్డుకోలేదు

లసోనియా 'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్' పుస్తకం విడుదల
చిన్నప్పటి నుంచే రాహుల్‌కు రాజకీయాలంటే ఆసక్తి అని వెల్లడి
ముప్పని తెలిసినా రాజీవ్ రాజకీయాల్లో కొనసాగాడని వ్యాఖ్య
తండ్రి నిర్ణయాలను రాహుల్ గౌరవించేవాడని రాసిన సోనియా
అమేథీతో రాహుల్, ప్రియాంకకు ప్రత్యేక అనుబంధం ఉందని వెల్లడి



అంతర్జాతీయ బేస్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో ప్రతిభ చాటినా.. ఉద్యోగం, ఆర్థిక సాయం కరువు!

ప్రభుత్వాలు మారినా మారని పేద క్రీడాకారుడి బతుకులు.. ఆదుకోవాలని లోకని శేఖర్ వేడుకోలు

ఇందల్వాయి:(ప్రజా జ్యోతి) నవంబర్. 10 ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామానికి చెందిన లోకని శేఖర్ అంతర్జాతీయ స్థాయిలో బేస్‌బాల్ క్రీడలో ప్రతిభ కనబరిచి దేశానికి గుర్తింపు తీసుకొచ్చినప్పటికీ, నేటికీ ప్రభుత్వాల నుంచి తగిన ప్రోత్సాహం, ఉద్యోగం, ఆర్థిక సహాయం అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు.2018 నవంబర్ 20 నుంచి 24వ తేదీ వరకు మలేషియాలో నిర్వహించిన ఇంటర్నేషనల్ 2 యూపీఎం బేస్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో లోకని శేఖర్ పాల్గొని ప్రతిభ కనబరిచాడు. ఆయన క్రీడా ప్రతిభను గుర్తించిన అప్పటి 7వ బెటాలియన్ కమాండెంట్ ఎస్.వి. సాంబయ్య అభినందించారు.అయితే అంతర్జాతీయ స్థాయిలో క్రీడల్లో పాల్గొని ప్రతిభ చాటినప్పటికీ, ప్రభుత్వాలు మారుతున్నా తన జీవితంలో మాత్రం ఎలాంటి మార్పు రావడం లేదని శేఖర్ ఆవేదన వ్యక్తం చేశాడు. అప్పటి





ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆధ్వర్యంలో తనకు డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు మంజూరు చేశారని, అయితే ఉద్యోగం కోసం పలుమార్లు ప్రయత్నించినప్పటికీ ఇప్పటివరకు ఏ ప్రభుత్వం నుంచి ఉద్యోగం కానీ, తగిన ఆర్థిక సహాయం కానీ అందలేదని వాపోయాడు.క్రీడల్లో ప్రతిభ చూపిన పేద క్రీడాకారులను వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు సహకరించాలని కోరాడు. ప్రభుత్వాలు మారుతున్నాయి.. కానీ పేద క్రీడాకారుల బతుకులు మాత్రం మారడం లేదని, ఇప్పటికైనా ప్రస్తుత ప్రభుత్వం తన పరిస్థితిని అర్థం చేసుకుని ఆదుకోవాలని లోకని శేఖర్ విజ్ఞప్తి చేస్తున్నాడు. ప్రభుత్వాలు ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, తనలాంటి

బోధన్ ఎంఈఓ బాధ్యతల నుంచి తప్పుకున్న ఏ. నాగయ్య



బోధన్ మండల విద్యాశాఖ అధికారిగా (ఎంఈఓ) విధులు నిర్వహిస్తున్న ఏ. నాగయ్య తన బాధ్యతల నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నారు. కొంతకాలంగా అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటుండటంతో పాటు ప్రస్తుత ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా ఇన్‌చార్జి ఎంఈఓ బాధ్యతల నుంచి వైదొలగుతున్నట్లు వెల్లడించారు.ఎంఈఓ బాధ్యతల నుంచి తప్పుకున్న అనంతరం ఆయన బోధన్ మండలంలోని కల్దుర్కి ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా తన విధులను కొనసాగించనున్నారు.ఆరోగ్య కారణాలతో పరిపాలనా బాధ్యతల నుంచి తప్పుకుని తిరిగి తన పూర్వ విధుల్లో కొనసాగాలని నాగయ్య నిర్ణయించుకోవడం విద్యాశాఖ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఐడి కార్డుల పంపిణీ



సిరికొండ, ప్రజా జ్యోతి సిరికొండ మండల కేంద్రంలోని పీ యం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల కళాశాలలో విద్యార్థులకు ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పులి విజయ, పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు ఐడీ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల నిబంధనలను పాటిస్తూ క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన ప్రవర్తనతో విద్యనభ్యసించాలని సూచించారు. ఐడీ కార్డులు విద్యార్థుల ప్రత్యేక గుర్తింపుతో పాటు పాఠశాలలో క్రమబద్ధమైన నిర్వహణకు, భద్రతకు దోహదపడతాయని తెలిపారు.విద్యార్థులు ఐడీ కార్డులను ప్రతిరోజూ ధరించి పాఠశాలకు హాజరుకావాలని సూచించారు.విద్యార్థుల విద్యాభివృద్ధి, క్రమశిక్షణ, సంక్షేమం కోసం పాఠశాల యాజమాన్యం నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పాఠశాల పట్ల బాధ్యత, క్రమశిక్షణ భావన మరింత పెంపొందుతుందని తెలిపారు.

ఆదర్శ పాఠశాలలో మానసిక ఆరోగ్యం పై అవగాహనకార్యక్రమం



సిరికొండ, ప్రజా జ్యోతి సిరికొండలోని పి ఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల కళాశాలలో మంగళవారం మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

"మానసిక ఆరోగ్యం మనందరి హక్కు -- అర్థం చేసుకోండి, మాట్లాడండి, సహాయం పొందండి" అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ప్రీతి సువర్చల,నిజామాబాద్ ఫీల్డ్ టీం సభ్యులు వంశీ, మురళి పాల్గొని విద్యార్థులకు మానసిక ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ఎంతో ముఖ్యమైనదని,శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యానికి కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.విద్యార్థులు చదువులో ఒత్తిడి,భయం, ఆందోళన,నిరాశ వంటి సమస్యలను ఎదుర్కొన్నప్పుడు వాటిని మనసులో దాచుకోకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కౌన్సిలర్లతో స్వేచ్ఛగా పంచుకోవాలని తెలిపారు. సమస్యలను గుర్తించి సరైన సమయంలో తగిన సహాయం పొందడం ద్వారా ప్రశాంతమైన, ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చని అవగాహన కల్పించారు. మానసిక ఆరోగ్య సహాయం కోసం అందుబాటులో ఉన్న టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1800-599-1393గురించి కూడా వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి విద్యతో పాటు మానసిక ఆరోగ్యం, భావోద్వేగ సమతుల్యత ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సానుకూల ఆలోచనా విధానం, సమస్యలను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులు తమ సమస్యలను ఉపాధ్యాయులతో నిర్భయంగా పంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు, మానసిక సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా అవసరమైన సమయంలో సహాయం పొందాలనే సందేశాన్ని అందించడం జరిగింది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి,ఉపాధ్యాయులు కౌన్సిలర్ ప్రీతి సువర్చల, ఫీల్డ్ టీం సభ్యులు వంశీ, మురళి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇళ్ల లబ్ధిదారుల ఇళ్లలో దీపావళి వేడుకలు -- కుటుంబాలతో ఆత్మీయంగా గడిపిన పోచారం శ్రీనివాసరెడ్డి.



కోటగిరి, నవంబర్ 10 ,ప్రజా జ్యోతి. రుద్రూర్ మండలం బొప్పాపూర్ గ్రామంలో పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నివాసాలకు వెళ్లి వారి కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి పండుగను ఆనందోత్సాహాల మధ్య మంగళవారం జరుపుకుని దీపావళి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి.

ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.

బొప్పాపూర్ గ్రామ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు

1. నామ్ గంగమణి -- శివలింగం
2. తేలగాడం వరలక్ష్మి -- దత్తు
3. వడ్ల మమత -- బాలు
4. పాట్ల సుమిత్ర -- సురేష్
5. బొమ్మడి సుధ -- సాయిలు

ఇందిరమ్మ ఇళ్లలో దీపాల వెలుగులతో పాటు ప్రతి కుటుంబంలో సంతోషం, సంతృప్తి వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ, లబ్ధిదారులతో కలిసి పండుగ జరుపుకోవడం ప్రత్యేక ఆనందాన్నిచ్చిందని పోచారం శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రుద్రూర్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

నిజామాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా రజిత యాదవ్ నియామకం

నిజామాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా రజిత యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధిష్ఠానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అలకలాంబ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, నిజామాబాద్ డీసీసీ అధ్యక్షులు నగేష్ రెడ్డి, నిజామాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బొబ్బలి రామకృష్ణతో పాటు నియోజకవర్గ ఇన్‌చార్జిలు, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, ఎడపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు రజిత యాదవ్ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షురాలిగా బాధ్యతలు అప్పగించి, పార్టీకి సేవ చేసే అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ, జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, మహిళా కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తల సమన్వయంతో ముందుకు సాగుతానని రజిత యాదవ్ పేర్కొన్నారు.



కస్తూర్బా బాలికల విద్యాలయంను తనిఖీ చేసిన కలెక్టర్



నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 10 (ప్రజాజ్యోతి) : మెండోరా మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణ, టాయిలెట్లు, తరగతి గదులను పరిశీలించారు. స్టోర్ రూంలో నిలువ ఉన్న పండ్లు, కూరగాయలు, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను గమనించారు. ఎఫ్.ఆర్.ఎస్ యాప్ ద్వారా సిబ్బంది హాజరును తనిఖీ చేశారు. విద్యార్థుల కోసం సిద్ధం చేసిన మధ్యాహ్న భోజనం మెనూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెనూలో పేర్కొన్న క్యారెట్ కర్రీకి బదులుగా ఆలూ కర్రీ వండడాన్ని గమనించిన కలెక్టర్, నిర్వాహకులను నిలదీశారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం శాస్త్రీయ పద్ధతిలో డైట్ మెనూ రూపొందించిందని, దానిని పాటించకుండా ఇష్టారీతిన వ్యవహరిస్తే ప్రయోజనం ఏమిటని మందలించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలు నిశితంగా పరిశీలించిన కలెక్టర్, నిరుపయోగ వస్తువులు ఉండడాన్ని గమనించారు. పరిశుభ్రత పట్ల ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. తాను మరోమారు ఆకస్మిక తనిఖీకి వస్తానని, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. నిర్మాణ దశలో ఉన్న పాఠశాల ప్రహరీ గోడ పనులను నాణ్యతతో వేగంగా పూర్తి చేయించాలని ఆదేశించారు. అనంతరం 6వ తరగతి గదిని కలెక్టర్ సందర్శించి, విద్యార్థినులకు పలు ప్రశ్నలు వేస్తూ వారి అభ్యాసన సామర్థ్యాన్ని అంచనా వేశారు. తన వెంట తెచ్చిన చాక్లెట్లు, బహుమతులను అందించి చిన్నారులను ప్రోత్సహించారు. చక్కగా చదువుకోవాలని, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తేవాలని హితవు పలికారు. కలెక్టర్ వెంట స్థానిక ఎంపీడీఓ లక్ష్మణ్, ఎం.ఈ.ఓ శ్రీనివాస్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ పద్మ తదితరులు ఉన్నారు.

పంటల సాగులో సేంద్రియ పద్ధతులను పాటించాలి



బాల్కొండ, (ప్రజా జ్యోతి) నవంబర్ 10: రసాయన రహిత ఆహార ధాన్యాలకు మార్కెట్లో అధిక డిమాండ్ ఉన్నందున రైతులు వ్యవసాయంలో సేంద్రియ సాగు విధానాలను పాటించడం అలవాటు చేసుకోవాలి అని సహాయ వ్యవసాయ సంచాలకురాలు రాధిక తెలిపారు.మంగళవారం జలాల్పూర్ లో వ్యవసాయ యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో రైతులకు సేంద్రియ సాగు విధానాలు, జీవ ఎరువులు,నానో సాంకేతిక పరిజ్ఞానం పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఏడీఏ మాట్లాడుతూ విచక్షణ రహితంగా వాడే రసాయనాలు, పురుగు మందుల వల్ల పంటల పెట్టుబడి పెరగడంతో పాటు వినియోగదారుల ఆరోగ్యం పై చెడు ప్రభావం పడే అవకాశం ఉన్నందున రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మారాల్సిన అవసరం ఉందని రైతులను కోరారు. ఎల్ నినో ప్రభావం కారణంగా భూగర్భ జలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉన్నందున రైతులు రబీలో వరి పంటకు బదులుగా తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలను వేసుకోవాలని రైతులకు సూచించారు. అనంతరం వ్యవసాయ మరియు ఉద్యాన పంటల్లో సస్యరక్షణ చర్యలపై ఆయా శాఖల అధికారులు రైతులకు శిక్షణ అందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుండెటీ మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ మూగ చిన్న భోజన,మండల వ్యవసాయ అధికారిణి లావణ్య, మండల ఉద్యాన అధికారి రుద్రవినాయక్, ఏఈఓ రేష్మ మరియు రైతులు పాల్గొన్నారు.

జలసిరి కార్యక్రమంలో భాగంగా ఇంకుడు గుంతల నిర్మాణం



బాల్కొండ, (ప్రజా జ్యోతి) నవంబర్10 :బాల్కొండ మండలంలోని శ్రీరాంపూర్ గ్రామంలో జలసిరి పథకంలో భాగంగా ఇంకుడు గుంతల నిర్మాణానికి సర్పంచ్ పద్మ,ఎర్రన్న మంగళవారం భూమి పూజ చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ వర్షపు నీటిని ఒడిసి పట్టి భూగర్భ జలాలను పెంచడమే వీటి ముఖ్య ఉద్దేశమని తెలిపారు. వర్షపు నీటిని వృధాగా కాకుండా భూమిలోకి ఇంకెలా చేయడం ద్వారా భవిష్యత్తులో సాగునీటి సమస్యలు తగ్గించవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి రవి,ఫీల్డ్ అసిస్టెంట్ రాజేందర్, కారోబార్ రాజు,ప్రజలు పాల్గొన్నారు.

తమ్మిడికుంట చెరువు పునరుద్ధరణ ప్రారంభించనున్న రేవంత్ రెడ్డి



హైదరాబాద్ : హైదరాబాద్ మాదాపూర్‌లోని తమ్మిడికుంట చెరువు ఆక్రమణల చెర నుంచి బయటపడి కొత్త రూపు సంతరించుకుంది. ఒకప్పుడు మురుగునీరు, ప్లాస్టిక్, నిర్మాణ వ్యర్థాలతో నిండిపోయి దుర్గంధభరితంగా మారిన ఈ చెరువు.. ఇప్పుడు పచ్చదనం, వాకింగ్ ట్రాక్, యోగా వేదిక వంటి సౌకర్యాలతో ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేందుకు సిద్ధమైంది. హైడ్రా చేపట్టిన పునరుద్ధరణ పనులు పూర్తికావడంతో ఈ నెల 11వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెరువును ప్రారంభించి నగర ప్రజలకు అంకితం చేయనున్నారు. శేరిలింగంపల్లి మండలం మాదాపూర్‌లో శిల్పారామం ఎదురుగా ఉన్న తమ్మిడికుంటను హైడ్రా మొదటి విడతలో పునరుద్ధరించిన ఆరు చెరువుల్లో ఒకటిగా పేర్కొన్నారు.ఇప్పటికే పాతబస్తీలోని బమ్ రుక్న్ ఉద్ దౌలా చెరువు, అంబర్‌పేటలోని బతుకమ్మకుంట, కూకట్‌పల్లిలోని నల్లచెరువును సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఇప్పుడు తమ్మిడికుంట ప్రారంభానికి సిద్ధమైంది. అనంతరం మాదాపూర్‌లోని సున్నం చెరువు, ఉప్పల్‌లోని నల్లచెరువును కూడా ప్రారంభించాల్సి ఉంది. ఈ నెల 11వ తేదీన సీఎం రేవంత్ తమ్మిడికుంటను ప్రారంభించనున్న నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సోమవారం అక్కడ సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ప్రారంభోత్సవ వేదిక, ప్రముఖులు, ప్రజల కోసం ఏర్పాటు చేస్తున్న సీటింగ్, వాహనాల పార్కింగ్, ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను అధికారులతో కలిసి సమీక్షించారు. కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.చెరువు అభివృద్ధి పనులను పర్యవేక్షించిన విమోస్ టెక్నోక్రాట్స్ అధినేత యూనస్ పర్వేజ్.. చేపట్టిన పనులు, కల్పించిన సౌకర్యాలను అధికారులకు వివరించారు. తమ్మిడికుంట అసలు విస్తీర్ణం దాదాపు 30 ఎకరాలు కాగా.. ఆక్రమణల కారణంగా అది కేవలం 14 ఎకరాలకు పరిమితమైంది. ఎన్ కన్వెన్షన్‌తో పాటు చెరువు పరిధిలోని ఇతర ఆక్రమణలను తొలగించి భూములను తిరిగి స్వాధీనం చేసుకోవడంతో చెరువు విస్తీర్ణం మళ్లీ పెరిగింది. ప్రస్తుతం దాదాపు 30 ఎకరాల విస్తీర్ణంలో పునరుద్ధరణ పనులు చేపట్టారు. చెరువు పరిరక్షణలో కీలక పరిణామంగా నిలిచిన ఎన్ కన్వెన్షన్ కూల్చివేత 2024 ఆగస్ట్ 24వ తేదీన జరిగింది. అనంతరం చెరువు పరిధిలోని ఇతర ఆక్రమణలను గుర్తించి తొలగించే చర్యలు చేపట్టారు. దీంతో చెరువు తన పూర్వ విస్తీర్ణాన్ని తిరిగి పొందేందుకు మార్గం ఏర్పడిందిగతంలో చెరువు చుట్టూ ముళ్ల పొదలు, వ్యర్థాలు పేరుకుపోయి ఉండేవి. మురుగునీరు నేరుగా చెరువులోకి చేరడంతో పరిసర ప్రాంతాల్లో దుర్వాసన, దోమల సమస్యలు తలెత్తేవి. బయోమెడికల్ వ్యర్థాలు కూడా అక్కడ పడేయడంతో నీరు, పరిసర భూగర్భ జలాలు కలుషితమయ్యే పరిస్థితి ఏర్పడింది. ఈ సమస్యలను పరిష్కరించేందుకు హైడ్రా పూడికతీత, వ్యర్థాల తొలగింపు పనులు చేపట్టింది. సుమారు 15 అడుగుల లోతు వరకు పేరుకుపోయిన పూడికను తొలగించింది. ప్లాస్టిక్, నిర్మాణ వ్యర్థాలు, బండరాళ్లను బయటకు తీసింది. ఇటీవల కురిసిన వర్షాలకు చెరువులోకి చేరిన నీరు భూమిలోకి ఇంకేందుకు కూడా అవకాశం ఏర్పడింది.తమ్మిడికుంట పునరుద్ధరణలో భాగంగా చెరువులోకి మురుగునీరు చేరకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. పరిసర ప్రాంతాల్లోని హాస్టళ్ల నుంచి వచ్చే మురుగునీటిని చెరువులోకి మళ్లకుండా అడ్డుకున్నారు. చెరువు చుట్టూ మురుగునీటి ప్రవాహాన్ని మళ్లించే కాలువ వ్యవస్థను అభివృద్ధి చేశారు. ఇందుకోసం 1,200 మిల్లీమీటర్ల వ్యాసం కలిగిన పైపులైన్‌ను ఏర్పాటు చేశారు. వర్షపు నీరు సక్రమంగా చెరువులోకి చేరేందుకు ఇన్‌లెట్లు, ఔట్‌లెట్‌ను పునరుద్ధరించారు. క్యాచ్‌మెంట్ డ్రెయిన్ వ్యవస్థను మెరుగుపరిచి, గతంలో మట్టితో కప్పుకుపోయి నిరుపయోగంగా మారిన నీటి ప్రవాహ మార్గాలకు తిరిగి జీవం పోశారు.దిగువన ఉన్న ముండ్లకత్వ చెరువుతో సహజ నీటి అనుసంధానాన్ని పునరుద్ధరించేందుకు కూడా చర్యలు చేపట్టారు. గతంలో కొండాపూర్, మాదాపూర్ ప్రాంతాల నుంచి వచ్చే వర్షపు నీరు శిల్పారామం పరిసరాల్లో నిలిచిపోయి ముంపునకు కారణం అయ్యేది. ఇప్పుడు ఇన్‌లెట్ల అభివృద్ధితో వరద నీరు నేరుగా తమ్మిడికుంటలోకి చేరేలా ఏర్పాట్లు చేశారు. దీంతో వర్షాకాలంలో శిల్పారామం పరిసరాల్లో నీరు నిలిచే సమస్య తగ్గే అవకాశం ఉంది.తమ్మిడికుంటను కేవలం నీటి నిల్వ కేంద్రంగా కాకుండా ప్రజలకు ఆహ్లాదాన్ని అందించే ప్రాంతంగా తీర్చిదిద్దారు. ఇందుకోసం మొత్తం రూ.20 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు. చెరువు చుట్టూ 1.25 కిలోమీటర్ల పొడవున వాకింగ్ ట్రాక్ నిర్మించారు. ట్రాక్ వెంట మొక్కలు నాటి పచ్చదనం పెంచడంతో పాటు ల్యాండ్‌స్కేపింగ్ పనులు చేపట్టారు. ప్రజలు విశ్రాంతి తీసుకునేందుకు బెంచీలు, సమూహ కార్యక్రమాల కోసం రెండు గెజిబోలు, యోగా వేదిక, రోజ్ గార్డెన్‌ను ఏర్పాటు చేశారు. చెరువు చుట్టూ ఫెన్సింగ్ నిర్మించడంతో పాటు ఎఫ్‌టీఎల్ పరిధిలో శాశ్వత ప్రహరీ ఏర్పాటు చేశారు. ప్రజల రాకపోకల కోసం రెండు ప్రవేశ ద్వారాలను నిర్మించారు. క్రీడా సదుపాయాలు, ఇతర ప్రజోపయోగ పనులు కూడా చేపట్టారు.తమ్మిడికుంటలోకి చేరే మురుగునీటిని శుద్ధి చేసేందుకు ఎస్‌టీపీ నిర్మాణాన్ని కూడా హైడ్రా ప్రతిపాదించింది. ఇది అమలైతే చెరువులోకి మురుగునీరు చేరకుండా నియంత్రించడంతో పాటు దిగువన ఉన్న మూసీ నదిలోకి వెళ్లే కాలుష్య భారాన్ని తగ్గించే అవకాశం ఉంటుంది. చెరువు పునరుద్ధరణతో వర్షపు నీటి నిల్వ సామర్థ్యం పెరగడం, భూగర్భ జలాల పునర్భరణకు తోడ్పడటం, దిగువ చెరువులతో సహజ నీటి ప్రవాహ వ్యవస్థ మెరుగుపడటం వంటి ప్రయోజనాలు కలగనున్నాయి. నగరంలో చెరువుల విస్తీర్ణం క్రమంగా తగ్గుతున్న నేపథ్యంలో తమ్మిడికుంటను తిరిగి దాదాపు 30 ఎకరాలకు విస్తరించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రధాన ఐటీ కారిడార్‌లో ఉన్న ఈ చెరువు పునరుద్ధరణతో పర్యావరణ పరిరక్షణకు, వరద నీటి నిర్వహణకు, స్థానిక ప్రజలకు ఆహ్లాదకరమైన బహిరంగ ప్రదేశం అందుబాటులోకి రావడానికి అవకాశం ఏర్పడింది

ధరణి దర్యాప్తు వేగవంతం భారీగా మారిన డబ్బులు లెక్కలు తీస్తున్న సీఐడీ అధికారులు



హైదరాబాద్ : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డిజిటల్ విప్లవంగా ప్రచారం చేసుకుని తీసుకొచ్చిన ధరణి భూముల పోర్టల్‌లో జరిగిన సంచలన అక్రమాలపై తెలంగాణ సీఐడీ ఉక్కుపాదం మోపడంతో రాష్ట్ర రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. సీఐడీ విభాగంతో పాటు ప్రత్యేక దర్యాప్తు బృందాలు రంగంలోకి దిగి హైదరాబాద్ పరిసర ప్రాంతాలైన రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డిలతో పాటు పలు జిల్లాల్లో ఏకకాలంలో రహస్య దాడులు, ఆపరేషన్లు నిర్వహించాయి. ఈ క్రమంలో పోర్టల్ డెవలపర్లు, రెవెన్యూ ఆపరేటర్లు, డాక్యుమెంట్ రైటర్లతో పాటు పలువురు నిందితులను అరెస్ట్ చేసి కస్టడీకి తీసుకోవడం సంచలనం సృష్టిస్తోంది.ఫోరెన్సిక్ ఆడిట్‌లో లభించిన ఆధారాల ప్రకారం.. నాటి ప్రభుత్వంలోని కీలక పెద్దలు, నిబంధనలకు విరుద్ధంగా సెక్షన్ 22-ఏ కింద ఉన్న నిషేధిత జాబితా భూములు , కోట్లాది రూపాయల విలువైన అసైన్డ్ , సీలింగ్ మిగులు భూములను అక్రమంగా ప్రైవేట్ వ్యక్తులు, రియల్ ఎస్టేట్ దిగ్గజాల పేరిట మార్చివేసినట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. వ్యవస్థీకృతంగా డిజిటల్ రికార్డులను ట్యాంపర్ చేస్తూ, అధికారులపై ఒత్తిడి తెచ్చి రాత్రికి రాత్రే నిషేధిత జాబితా నుంచి వేలాది ఎకరాలను తొలగించడం వెనుక కొందరు బీఆర్ఎస్ అగ్రనేతల ఆశీస్సులు ఉన్నాయని విచారణలో ప్రాథమికంగా వెల్లడవుతోంది.ఈ దర్యాప్తు పురోగతితో బీఆర్ఎస్ శ్రేణుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ధరణి అనేది కేసీఆర్ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్ కావడంతో, ఇందులో జరిగిన అవకతవకలు నేరుగా నాటి మంత్రివర్గం , ఐఏఎస్ అధికారుల చుట్టూ తిరుగుతున్నాయి. సీఐడీ దర్యాప్తు కేవలం క్రింది స్థాయి ఆపరేటర్లకే పరిమితం కాకుండా, పొలిటికల్ మాస్టర్‌మైండ్స్ , బిజినెస్ నెట్‌వర్క్‌లను టార్గెట్ చేసుకుని సాగుతుండటంతో.. రాబోయే రోజుల్లో నాటి కీలక నేతలకు నోటీసులు జారీ అయ్యే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ సీఐడీ విచారణ వేగం వెనుక స్పష్టమైన రాజకీయ అజెండా ఉందనే ఆరోపణలను బీఆర్ఎస్ నేతలు గుప్పిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ పాలనా లోపాలు, గ్యారెంటీల అమలులో వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే కక్షసాధింపు రాజకీయాల్లో భాగంలో ధరణి దర్యాప్తును రాజకీయాస్త్రంగా ఉపయోగిస్తోందని విమర్శిస్తున్నారు. అయితే రేవంత్ రెడ్డి సర్కార్ మాత్రం? బాధితులైన వేలాది మంది రైతులకు న్యాయం చేయడానికే, దోచుకున్న ప్రజా భూములను తిరిగి స్వాధీనం చేసుకునేందుకే ఈ న్యాయపరమైన దర్యాప్తు జరుపుతున్నామని గట్టిగా సమర్థించుకుంటోంది.రికార్డుల డిజిటైజేషన్ పేరుతో భూ రికార్డుల అధికారాలను కేంద్రీకరించి, కొందరు వ్యక్తులకు ప్రయోజనం చేకూర్చేలా మార్పులు చేశారన్నది ప్రధాన నిరూపిత అంశంగా మారబోతోంది. డిజిటల్ ఫుట్‌ప్రింట్స్, లాగ్ ఫైల్స్, ఐపీ అడ్రస్‌లు ఆధారంగా దర్యాప్తు సాగుతుండటంతో ఆడిట్ ట్రయల్‌ను తప్పించుకోవడం నేతలకు దాదాపు అసాధ్యం. దర్యాప్తు సంస్థల వద్ద ఉన్న పక్కా సాంకేతిక ఆధారాలు బయటకు వస్తే, అక్రమ మార్గంలో సంపాదించిన ఆస్తుల జప్తుతో పాటు పెద్ద తలకాయల అరెస్టులు తప్పవని భావిస్తున్నారు. తెలంగాణలో ధరణి కుంభకోణం దర్యాప్తు కేవలం రెవెన్యూ వివాదం మాత్రమే కాదు, కాంగ్రెస్-బీఆర్ఎస్ మధ్య సుదీర్ఘకాలం సాగే ప్రధాన రాజకీయ పోరాటంగా రూపాంతరం చెందింది. ఈ అక్రమాల మనీ ట్రయల్స్, భూ బదిలీల వెనుక ఉన్న నిజాన్ని సీఐడీ పూర్తిస్థాయిలో వెలుగులోకి తెస్తే.. అది బీఆర్ఎస్ పార్టీకి రాజకీయంగా పెద్ద దెబ్బ కావడమే కాకుండా, రాబోయే రోజుల్లో రాష్ట్రంలో మరిన్ని కీలక రాజకీయ పరిణామాలకు బాటలు వేస్తుంది.

400 కోట్ల క్లబ్ లో రామాయణం

హైదరాబాద్ : మైథలాజికల్ ఎపిక్ 'రామాయణ' బాక్సాఫీస్ వద్ద పాజిటివ్ టాక్‌తో దూసుకెళ్తోంది. నవంబర్ 5న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా మూడు రోజుల్లోనే రికార్డు స్థాయిలో కలెక్షన్స్ సాధించింది. మరి ఆ వివరాలు ఓసారి చూస్తే...వరల్డ్ వైడ్‌గా తొలి మూడు రోజుల్లో రూ.375.50 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్స్ సాధించింది. ఇండియావ్యాప్తంగా రూ.218.25 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ సాధించగా... రూ.182.70 కోట్ల నెట్ కలెక్ట్ చేసినట్లు ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. శనివారం ఒక్క రోజే ఇండియావ్యాప్తంగా రూ.69.80 కోట్ల నెట్ కలెక్షన్స్ సాధించింది. ఓవర్సీస్ చూస్తే దాదాపు రూ.157.25 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ సాధించినట్లు తెలుస్తోంది. దీపావళి ఫెస్టివల్ ఆదివారం కావడంతో వీకెండ్ నెంబర్స్ మరింత పెరగొచ్చని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

వరల్డ్ వైడ్ మూడు రోజుల కలెక్షన్స్ - రూ.375.50 కోట్ల గ్రాస్
ఇండియా గ్రాస్ కలెక్షన్స్ - రూ.218.25 కోట్లు
ఇండియా నెట్ కలెక్షన్స్ - రూ.182.70 కోట్లు
ఓవర్సీస్ గ్రాస్ కలెక్షన్స్ - రూ.157.25 కోట్లుఈ మూవీకి నితీశ్ తివారీ దర్శకత్వం వహించగా... శ్రీరాముడిగా రణబీర్, సీతగా సాయిపల్లవి, లక్ష్మణుడిగా రవి దూబే, రావణుడిగా యశ్, మండోదరిగా కాజల్ అగర్వాల్, భరతుడిగా ఆదినాథ్ కొఠారే, శతృఘ్నుడిగా నితీశ్ శర్మ, శూర్పణఖగా రకుల్ ప్రీత్ సింగ్ నటించారు. దాదాపు రూ. 4 వేల కోట్ల బడ్జెట్‌తో నమిత్ మల్హోత్రా, కన్నడ స్టార్ యశ్ సంయుక్తంగా నిర్మించారు. 2028లో రెండో పార్ట్ రిలీజ్ కానుంది.రామాయణం కథలో డైరెక్టర్ నితీశ్ తివారీ సరికొత్త కోణాన్ని చూపించారు. రావణుడి పరిచయంతో ప్రారంభమైన స్టోరీ... లంకలో అసుర సామ్రాజ్యాన్ని అంతం చేసేందుకు ఇంద్రుడు (కునాల్ కపూర్) తన దేవతల సమాహారంతో భీకర యుద్ధం చేసి నగరాన్ని సొంతం చేసుకుని ఆ బాధ్యతను కుబేరునికి అప్పగిస్తాడు. ఈ ఓటమి తర్వాత కైకసి (శోభన) అవమాన భారంతో పెద్ద కొడుకు దశానన (యష్) దగ్గరకు వెళ్తుంది. దీంతో ఘోర తపస్సు చేసిన బ్రహ్మ నుంచి వరాలు పొందిన దశానన... రావణుడిగా తిరిగి వచ్చి లంకా నగరాన్ని హస్తగతం చేసుకుంటాడు. ముల్లోకాలకు అధిపతిగా అవతరిస్తాడు. రావణుడి పాలనలో యజ్ఞ యాగాదులు ఆటంకం కలుగుతుంది. దీంతో దేవతలు నిస్తేజితులవుతారు. సృష్టి వినాశనం అవుతుందని బ్రహ్మ దగ్గరకు వెళ్తాడు దేవేంద్రుడు (కునాల్ కపూర్). అప్పుడు మానవుడిగా అవతారం దాలుస్తారు బ్రహ్మ. అయోధ్యలో దశరథుని ఇంట రాముడు (రణబీర్ కపూర్) జన్మిస్తారు. ఆయన బాల్యం నుంచి సీతాదేవి (సాయి పల్లవి)తో స్వయంవరం, వివాహం... కైకేయి (లారా దత్తా)కు తండ్రి దశరథ మహారాజు (అరుణ్ గోవిల్) ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చడం కోసం వనవాసానికి వెళ్లడం, అక్కడ శూర్పణఖ (రకుల్ ప్రీత్ సింగ్) ముక్కును లక్ష్మణుడు (రవి దూబే) కోయడం, సీతను రావణుడు అపహరించడం వరకు... ఇందులో చూపించారు.

ఢిల్లీతో పోటీపడుతున్న భాగ్యనగరం!

హైదరాబాద్ : ఒకప్పుడు ప్రశాంత వాతావరణానికి చిరునామాగా ఉన్న హైదరాబాద్ నగరం ఇప్పుడు వాయు కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది. దేశ రాజధాని ఢిల్లీని తలపించేలా గాలి నాణ్యత అత్యంత ప్రమాదకర స్థాయికి పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది. నగరం మొత్తం మీద ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 410గా నమోదవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఈ స్థాయి కాలుష్యం ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.తాజా గణాంకాల ప్రకారం.. గాలిలోని అతి సూక్ష్మ ధూళి కణాలైన పీఎం 2.5 స్థాయిలు సురక్షిత పరిమితి అయిన 60 మైక్రోగ్రాములకు బదులుగా 278 మైక్రోగ్రాములుగా నమోదయ్యాయి. అదేవిధంగా పీఎం 10 పరిమితి 100 మైక్రోగ్రాములు కాగా, ప్రస్తుతం 326 మైక్రోగ్రాములుగా ఉంది. ఇది సాధారణం కంటే దాదాపు మూడు నుంచి నాలుగు రెట్లు అధికం. ఈ స్థాయిలో కాలుష్యం కొనసాగితే ప్రజల ఆరోగ్యంపై, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులపై తీవ్ర ప్రభావం పడుతుందని పర్యావరణ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.నగరంలోని అన్ని ప్రాంతాల్లో కాలుష్య తీవ్రత ఉన్నప్పటికీ, ముఖ్యంగా పశ్చిమ హైదరాబాద్‌లోని ఐటీ కారిడార్ పరిధిలో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. డిఫెన్స్ కాలనీలో ఎఖిఏ ఏకంగా 685గా రికార్డయింది. శేరిలింగంపల్లిలో 666, మణికొండలో 602, యాంబియన్స్ ఫోర్ట్‌లో 596, ఎన్‌బీటీ నగర్‌లో 582గా కాలుష్య సూచీ నమోదైంది. ఈ ప్రాంతాలు కాలుష్య హాట్‌స్పాట్‌లుగా మారుతుండటం స్థానికులను భయాందోళనలకు గురిచేస్తోంది.హైదరాబాద్‌లో గాలి నాణ్యత ఇంతలా క్షీణించడానికి ప్రధాన కారణాలు పెరిగిన వాహనాల రద్దీ, అదుపులేని నిర్మాణ కార్యకలాపాలు, రోడ్లపై పేరుకుపోయిన దుమ్ముధూళి, పారిశ్రామిక ఉద్గారాలేనని అధికారులు భావిస్తున్నారు. ముఖ్యంగా ఐటీ కారిడార్‌లో నిరంతరాయంగా సాగే నిర్మాణాలు, వాహనాల రాకపోకలు కాలుష్య తీవ్రతను మరింత పెంచుతున్నాయి.ఈ నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టాలని పౌరులు, పర్యావరణవేత్తలు కోరుతున్నారు. రోడ్లను నీటితో శుభ్రపరచడం, నిర్మాణ ప్రాంతాల్లో దుమ్ము లేపకుండా చర్యలు తీసుకోవడం, వాహన కాలుష్య తనిఖీలను కఠినతరం చేయడం వంటివి వెంటనే ప్రారంభించాలని సూచిస్తున్నారు. లేకపోతే హైదరాబాద్ కూడా ఢిల్లీ లాగా గ్యాస్ ఛాంబర్‌గా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

బైకులకు నిప్పు అంటించిన ఆకతాయిలు

హైదరాబాద్ : ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిరి నగర్ కాలనీలో అర్ధరాత్రి వేళ ఆకతాయిలు సృష్టించిన భయాందోళన స్థానికులను తీవ్రగ్రాంతికి గురిచేసింది. ఇళ్ల ముందు నిలిపి ఉంచిన రెండు ద్విచక్ర వాహనాలకు దుండగులు కావాలనే నిప్పు పెట్టి పరారయ్యారు.సిరి నగర్ కాలనీలో అర్ధరాత్రి దాటిన తర్వాత నివాసాల ముందు పార్క్ చేసి ఉన్న రెండు బైక్లపై దుండగులు నిప్పు రాజేశారు. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో గమనించిన స్థానికులు ఆర్పివేసే ప్రయత్నం చేసినప్పటికీ, ఒక బైక్ పూర్తిగా కాలి బూడిదవ్వగా, మరొక బైక్ పాక్షికంగా దగ్ధమైంది.ఈ ఘాతకానికి పాల్పడిన దుండగులు బైక్స్కు నిప్పు పెట్టి అక్కడ నుంచి పరారవుతున్న దృశ్యాలు సమీపంలోని సీసీ కెమెరాల్లో స్పష్టంగా రికార్డయ్యాయి. గతంలో కూడా ఇదే కాలనీలో సరిగ్గా ఇదే తరహాలో రెండు కార్లకు దుండగులు నిప్పు పెట్టిన ఘటనలు జరిగినట్లు కాలనీవాసులు వాపోతున్నారు. వరుసగా వాహనాలను లక్ష్యంగా చేసుకుని తగలబెడుతుండటంతో స్థానికులు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.బాధితుల ఫిర్యాదు మేరకు ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు.

ప్రకాశం జిల్లాలో కాలి బూడిదైన ప్రైవేట్ బస్సు..

డ్రైవర్ అప్రమత్తతతో తప్పిన పెను ప్రమాదం
కడప నుంచి విజయవాడ వెళ్తుండగా ఘటన
ముందు టైరు పేలడంతో మంటలు చెలరేగినట్లు నిర్ధారణ
ఘటనాస్థలికి చేరుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు

ప్రకాశం : జిల్లాలో పెను ప్రమాదం త్రుటిలో తప్పింది. 33 మంది ప్రయాణికులతో వెళ్తున్న ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అగ్నికి ఆహుతైంది. డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరిం చడంతో ప్రయాణికులంతా సురక్షితంగా ప్రాణాలతో బయటపడ్డారు. ఈ ఘటన వలేటివారిపాలెం మండలం చుండి సమీపంలో అర్ధరాత్రి దాటిన తర్వాత చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే, ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు 33 మంది ప్రయాణికులతో కడప నుంచి విజయవాడకు బయలుదేరింది. మార్గమధ్యంలో చుండి వద్దకు రాగానే బస్సు ముందు టైరు ఒక్కసారిగా పెద్ద శబ్దంతో పేలిపోయింది. వెంటనే అప్రమత్తమైన డ్రైవర్, వాహనాన్ని రోడ్డు పక్కన నిలిపివేశారు. టైరు పేలిన వెంటనే మంటలు చెలరేగడాన్ని గమనించిన డ్రైవర్, ప్రయాణికులను అప్రమత్తం చేసి అందరినీ హుటాహుటిన బస్సు నుంచి కిందకు దించేశారు. ప్రయాణికులంతా కిందకు దిగిన కొద్దిసేపటికే మంటలు వ్యాపించి బస్సు పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. డ్రైవర్ సమయస్ఫూర్తి వల్లే పెను విషాదం తప్పిందని ప్రయాణికులు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎం

రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా పాలన ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి

ఆర్థిక సవాలను దీటుగా ఎదుర్కొంటూ సంక్షేమాన్ని అమలుపరుస్తూ

370 మంది లబ్ధిదారులకు రూ.3.70 కోట్ల విలువైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

నిజామాబాదు రూరల్, సిరికొండ ప్రజా జ్యోతి రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన కొనసాగుతోందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాలకు చెందిన 370 మంది లబ్ధిదారులకు రూ.3.70 కోట్ల విలువైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండలాల వారీగా నిజామాబాద్ రూరల్ మండలానికి 65, మోపాల్ మండలానికి 37, డిచ్‌పల్లి మండలానికి 128, జక్రాన్‌పల్లి మండలానికి 33, ధర్పల్లి మండలానికి 61, సిరికొండ మండలానికి 46 మంది చొప్పున మొత్తం 370 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి సంక్షేమ పథకంలో మహిళలకు ప్రాధాన్యతనిస్తూ మహిళా సాధికారతకు కృషి చేస్తోందని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన, కుటుంబాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై తీవ్ర భారం మోపిందని విమర్శించారు. అయినప్పటికీ, ఆర్థిక ఇబ్బందులను సమర్థంగా ఎదుర్కొంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఎక్కడా ఆటంకం కలగకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.రాష్ట్రంలో అర్హులైన పేదలకు కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని, ఇప్పటివరకు రూ.79 వేల కోట్ల రుణాలను మహిళా సంఘాలకు అందించినట్లు వెల్లడించారు. రానున్న రోజుల్లో ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను అమలు చేయనున్నట్లు స్పష్టం చేశారు. గతంలో భూమి ఉన్న రైతులకు మాత్రమే పరిమితమైన బీమా ప్రయోజనాలకు భిన్నంగా, ఇప్పుడు కుటుంబంలో ప్రమాదవశాత్తు మరణం సంభవించినప్పుడు ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేలా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రభుత్వం అమలు చేయనున్నట్లు వివరించారు. పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక చేయూతనందించే కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే తమ లక్ష్యమని



ఎమ్మెల్యే పేర్కొన్నారు.370 మంది లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో క్యాంపు కార్యాలయానికి తరలిరావడంతో అక్కడ సందడి నెలకొంది. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, రాష్ట్ర గీత పారిశ్రామిక సహకార కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భాస్కర్ రెడ్డి, ఉమ్మాజి నరేష్, అమృతాపూర్ గంగాధర్, తారాచంద్, బాల్ రాజు, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, నరేష్, రవి, అంబర్ సింగ్, సర్పంచ్ ఫోరం నియోజకవర్గ అధ్యక్షుడు వాసు, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ విద్యపై విద్యార్థులకు క్షేత్రస్థాయి అవగాహన



కమ్మర్ పల్లి (ప్రజాజ్యోతి) నవంబర్ - 10 : పీఎం శ్రీ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యవసాయ విద్యపై క్షేత్రస్థాయి అవగాహన కల్పించేందుకు వ్యవసాయ విద్యా విహారయాత్ర నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్రి మధుపాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం తునికి గ్రామంలోని కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే)ను సందర్శించి సేంద్రియ ఎరువుల తయారీ, వివిధ రకాల సాగు విధానాలను తెలుసుకున్నారని పేర్కొన్నారు. అనంతరం రామానాయుడు వ్యవసాయ కళాశాలను సందర్శించి వ్యవసాయ విద్య, విత్తనాల ఎంపిక, ఔషధ మొక్కల పెంపకంపై అవగాహన పొందారని తెలిపారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎంధర్ రెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులకు చక్కగా వివరించారని, ఇలాంటి క్షేత్రస్థాయి పర్యటనలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని ప్రధానోపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ ఉపాధ్యాయుడు సునుగురు హరీష్, పీడీ రమేష్ గౌడ్, రాజశేఖర్, భవ్య, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇందూరుకు స్టేడియం తీసుకురావడమే నా లక్ష్యం..



ఖైసర్ అథ్లెటిక్స్ అకాడమీ క్రీడా పోటీల్లో ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 10 (ప్రజాజ్యోతి) : ఇందూరులో స్టేడియం తీసుకురావడమే తన లక్ష్యమని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. ఖైసర్ అథ్లెటిక్స్ అకాడమీ ఆధ్వర్యంలో నగరంలోని రాజారాం స్టేడియంలో అథ్లెటిక్స్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్టేడియం కోసం ఇప్పటికే అనేక సార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు గుర్తు చేశారు. ఇందూరులో స్టేడియం నిర్మిస్తామన్న ప్రభుత్వ హామీని నిలబెట్టుకోవాలని చెప్పారు. గత 10 ఏళ్లుగా నిర్విరామంగా అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. కేవలం క్రీడా పోటీలనే కాకుండా పోలీసు, ఆర్మీ ఉద్యోగాలకు శిక్షణను కూడా ఇవ్వడం గర్వించదగ్గ విషయమన్నారు. ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడలో తర్ఫీదు తీసుకోవాలన్నారు. ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం పుష్కలంగా లభిస్తుందన్నారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహం అందిస్తున్నాయని తెలిపారు. ఇప్పటికే నగరానికి చెందిన హాకీ క్రీడాకారిణి ఎండల సౌందర్య??బాక్సర్లు నికత్ జరీన్, హుస్సాముద్దీన్, పర్వతారోహకురాలు పూర్ణా మలావత్ కు క్రీడా కోట కింద ఉద్యోగాలు వచ్చాయని గుర్తు చేశారు. కార్యక్రమంలో కైసర్ అకాడమీ ఫౌండర్ ఖైసర్, పీసీసీ ప్రధాన కార్యదర్శి రాంభూపాల్, కరాటే రమేష్, కార్పొరేటర్లు ఎండి అన్వర్ అమర్, సింగ్, మఠం పవన్, కో ఆప్షన్ మెంబర్ సురేందర్, ఎంపీజే అబ్దుల్ అజీజ్, అడ్వకేట్ జునేద్,?యూనిస్ తదితరులు పాల్గొన్నారు.

గడ్కోల్ హై స్కూల్ విద్యా వాలింటీర్ కు 10వేల గౌరవ వేతనం అందజేసిన రాచకొండ శ్రీనివాస్



సిరికొండ, ప్రజా జ్యోతి సిరికొండ మండల కేంద్రంలోని గడుకలు గ్రామానికి చెందిన రాచకొండ శ్రీనివాస్ పుట్టిన రోజు సందర్భంగా విద్యార్తులకు రెగ్యులర్ సోషల్ టీచర్ కొరత ఉన్నందున తమ వంతు ఆర్థిక సహాయం గా విద్య వాలంటీర్ సరితకు రెండు నెలల గౌరవ వేతనం 10వేల రూపాయలు అందచేశారు. ఈ సందర్భంగా శ్రీని ఫౌండేషన్ చైర్మన్ రాచకొండ దేవగౌడ్ ,మరియు సభ్యులు కాసుల సంతోష్, రామకృష్ణ పిట్ల, కామారెడ్డి సంతోష్, పి నరహరి మాట్లాడుతూ. ..మారుమూల గ్రామంలో పుట్టిన రాచకొండ శ్రీనివాస్ గౌడ్ ఇంత ఇంతయ్ వటుడింతాయ్ అన్నట్టుగా అట్టడుగు నుండి కసిగా.,నిత్యవిద్యార్థిగా పట్టుదలతో కాలంకన్న స్పీడ్ గా ఒక అడుగు ముందు కేస్తూ అందరికి ఆదర్శం గా నిలుస్తూ ప్రపంచంలో గ్లోబల్ ఇన్స్ ప్రేషన్ "అవార్డు అందుకోవడం ఈ ప్రాంతశే గర్వించదగ్గ దగ్గ ఆర్థిక వేత్త అని అన్నారు.

ప్రపంచ ఆర్థిక గమనాన్ని ఆకలింపు చేసుకొని గల్ఫ్ బ్యాంక్ లో మేనేజర్గాయి నుండి ప్రపంచ అతి పెద్ద బ్యాంక్ గా పేరున్న స్విస్ బ్యాంక్ డైరెక్టర్ గా ఎదిగి మెన్సా ఇన్వెస్ట్మెంట్ కంపెనీ ఏర్పాటు చేసి సీఈఓ గా ఎదగడం "గడ్కోల్ హై స్కూల్ పూర్వ విద్యార్థి కావడం హర్షించ దగ్గ విషయం అని అన్నారు. నేటి విద్యార్థులు అతని నుండి చాలా నేర్చుకోవాలని అన్నారు. శ్రీనివాస్ గౌడ్ నుండి సాదించాలనే కసిని, నేర్చుకావాలనే పట్టుదలని పునికి పూచ్చుకోవాలని అన్నారు.

బుస్సాపూర్ గ్రామంలో రోడ్డు కోసం కాలనీ వాసుల ఆందోళన



మెండోరా, (ప్రజా జ్యోతి) నవంబర్ 10:మెండోర మండలంలోని బుస్సాపూర్ గ్రామంలో రోడ్డు కోసం కాలనీ వాసులు రోడ్డుపై ఆందోళన చేపట్టారు.తాము 12 ఏళ్లుగా వినియోగిస్తున్న వంద కుటుంబాల రహదారిని తమ ప్రైవేట్ స్థలమంటూ అడ్డుకోవడాన్ని నిరసిస్తూ కాలనీ వాసులు పెద్ద ఎత్తున రోడ్డుపై ధర్నా చేపట్టారు. రాళ్లు అడ్డుపెట్టి రాకపోకలను నిలిపివేయడంతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయంపై 15 రోజుల క్రితమే గ్రామ పంచాయతీకి ఫిర్యాదు చేశామని అయినా ఎవరూ పట్టించుకోలేదని కాలనీ వాసులు చెబుతున్నారు.దీంతో గత సోమవారం కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణిలో కూడా ఫిర్యాదు చేశామన్నారు. ఫిర్యాదు చేసినా అధికారులు క్షేత్ర స్థాయిలోకి వచ్చి చూడలేదని అందుకే తప్పనిసరి పరిస్థితుల్లో ధర్నాకు దిగామని వెల్లడించారు.ఈ రహదారి వెంబడే మిషన్ భగీరథ పైప్ లైన్,కరెంటు స్తంభాలు,33 కేవీ లైన్ ఉన్నాయని ఇది పంచాయతీ రోడ్డు అనడానికి ఇదే నిదర్శనమని స్థానికులు అంటున్నారు.గతంలో ఇదే దారిలో స్కూల్ బస్సులు, దేవుని ఊరేగింపులు కూడా జరిగేవని గుర్తు చేస్తున్నారు.భూమి రికార్డులు,పంచాయతీ రికార్డులు పరిశీలించి నిజాలు నిగ్గు తేల్చాలని మూసివేసిన రోడ్డు ను వెంటనే పునరుద్ధరించి న్యాయం చేయాలని కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రాజవ్వ, నరసయ్య,పురుషోత్తం, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సిరికొండ మండలానికి చెందిన షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



సిరికొండ, ప్రజా జ్యోతి సిరికొండ మండలానికి చెందిన కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు డాక్టర్ భూపతి రెడ్డి ఆదేశాల మేరకు డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో సిరికొండ మండలానికి చెందిన 46 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రూరల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూంపల్లి మహేందర్ తూంపల్లి సర్పంచ్ జింక రాజేందర్ వర్షం తండా సర్పంచ్ మోజీరాం నాయక తూంపల్లి ఉపసర్పంచ్ ఆయనలా శ్రీకాంత్, వెల్మ భానుచందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి గొల్ల లింబన్న, అన్ని గ్రామాలకు చెందిన లబ్ధిదారులు పాల్గొన్నారు

పసుపు రైతుల అభ్యున్నతే లక్ష్యంగా జాతీయ పసుపు బోర్డు కృషి

మామిడిపల్లిలో రైతులకు బాయిలర్ పాలిషర్ యంత్రాల పంపిణీ

పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 10 (ప్రజాజ్యోతి) పసుపు రైతుల ఆర్థికాభివృద్ధి, వారి ఉత్పత్తులకు మెరుగైన ధర కల్పించడమే లక్ష్యంగా జాతీయ పసుపు బోర్డు ఆధ్వర్యంలో ఆర్మూర్ లోని మామిడిపల్లిలో రైతులకు బాయిలర్, పాలిషర్ యంత్రాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి మాట్లాడుతూ పసుపు సాగుకు ఆధునిక సాంకేతికతను జోడించడం ద్వారా రైతుల ఆర్థికాభివృద్ధికి జాతీయ పసుపు బోర్డు కట్టుబడి ఉందన్నారు. ఆధునిక యంత్రాలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా పసుపు ఉడకబెట్టడం, పాలిషింగ్ ప్రక్రియలు మరింత సులభతరం అవుతాయని, తద్వారా ఉత్పత్తి నాణ్యత పెరిగి మార్కెట్‌లో రైతులకు మెరుగైన ఆదాయం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. రైతుల సంక్షేమం, పసుపు సాగు అభివృద్ధి, నాణ్యమైన ఉత్పత్తుల సాధనకు జాతీయ పసుపు బోర్డు నిరంతరం కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో భాగంగా రైతులకు అవసరమైన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, యంత్రాల పనితీరు, వాటి వినియోగంపై అధికారులు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పసుపు బోర్డు సెక్రటరీ భవానీ శ్రీ, డిప్యూటీ డైరెక్టర్ ప్రత్యూష్, సీనియర్ ఫీల్డ్ ఆఫీసర్ రాజమాణిక్యం, రాణి, జవహర్, జాతీయ పసుపు బోర్డు కార్యాలయ అధికారులు, యంత్రాల లబ్ధిదారులు, పెద్ద సంఖ్యలో పసుపు రైతులు పాల్గొన్నారు.



హైదరాబాద్‌లో టపాసుల వివాదం..

కత్తులతో దాడి.. ముగ్గురిపై హత్యాయత్నం

రోడ్డుపై వెళ్తున్న చిన్నారిపై టపాసు విసరడంతో వివాదం..

ప్రశ్నించిన మేనమామతో వాగ్వాదం.. ముగ్గురిపై కత్తులతో దాడి

హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలోని పటేల్‌నగర్, గాంధీభవన్ ప్రాంతంలో టపాసులు పేల్చే విషయంలో తలెత్తిన వివాదం తీవ్ర ఘర్షణకు దారితీసింది. చిన్నారిపై టపాసు విసరడాన్ని ప్రశ్నించినందుకు ముగ్గురు వ్యక్తులపై కత్తులతో దాడి జరిగిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ దాడిలో షేక్ వహీద్, షేక్ ఇమ్రాన్, షేక్ షాబాజ్ గాయపడ్డారు. చిన్నారిపై టపాసు విసరడంతో మొదలైన గొడవ : అందిన ప్రాథమిక సమాచారం ప్రకారం.. పటేల్‌నగర్, గాంధీభవన్ ప్రాంతంలో రోడ్డుపై వెళ్తున్న ఓ చిన్నారిపై కొందరు వ్యక్తులు టపాసు విసిరినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని గమనించిన చిన్నారి మేనమామ వారిని ప్రశ్నించడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. మాటామాటా పెరగడంతో వివాదం తీవ్రరూపం దాల్చింది. సల్మాన్, అర్బాజ్‌తో పాటు మరికొందరు కత్తులతో దాడి : చిన్నారిపై టపాసు విసిరిన విషయాన్ని ప్రశ్నించడంతో మొదలైన గొడవలో సల్మాన్, అర్బాజ్‌తో పాటు మరికొందరు వ్యక్తులు ముగ్గురిపై కత్తులతో దాడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ దాడిలో షేక్ వహీద్, షేక్ ఇమ్రాన్, షేక్ షాబాజ్ తీవ్రంగా గాయపడ్డారు. దాడి అనంతరం స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఉస్మానియా జనరల్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వైద్యులు వారికి చికిత్స అందిస్తున్నారు. బేగంబజార్ పోలీసుల దర్యాప్తు : ఘటనపై సమాచారం అందుకున్న బేగంబజార్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఘర్షణకు అసలు కారణాలు ఏమిటి? దాడిలో ఎవరెవరు పాల్గొన్నారు? అనే కోణాల్లో పోలీసులు విచారణ జరుపుతున్నారు. నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకునే దిశగా దర్యాప్తు కొనసాగుతోంది. చిన్నారుల భద్రతను విస్మరించొద్దు.. వివాదాలతో ప్రాణాలు తీసుకోవద్దు! పండుగల సమయంలో టపాసులు కాల్చేటప్పుడు చిన్నారుల భద్రత పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి.

అధికారుల నిర్లక్ష్యం..

వృథాగా పోతున్న భగీరథ నీళ్లు

మాగనూరు ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టి భవిష్యత్తు అవసరాల కోసం ఆదా చేయాలని ప్రభుత్వం ఒకవైపు ప్రచారం చేస్తుంటే.. మరోవైపు ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పొడిచేలా మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తోంది. మాగనూరు మండల కేంద్రంలో మిషన్ భగీరథ ప్రధాన పైప్‌లైన్ పగిలి మూడు రోజులైనా సంబంధిత అధికారులు స్పందించకపోవడంతో విలువైన తాగునీరు వృథాగా పారుతూ చెరువును తలపిస్తోంది. పైప్‌లైన్ నుంచి బయటకు వస్తున్న నీరు పరిసర ప్రాంతాల్లో పెద్దఎత్తున నిలిచిపోవడంతో నీటి వనరులు వృథా కావడమే కాకుండా పరిసర ప్రాంతాలు చిత్తడిగా మారుతున్నాయి. ఒకవైపు మాగనూరు కృష్ణ మండల

అత్యవసర సమయంలో అండగా.. సీఎం సహాయనిధి

4.95 లక్షల విలువ చేసే ఎల్.ఓ.సి లెటర్ అందజేసిన ఎమ్మెల్యే డా.ఆర్. భూపతి రెడ్డి



నిజామాబాదు రూరల్, ప్రజా జ్యోతి నిరుపేదలకు అత్యవసర సమయంలో కొండంత అండగా ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డిలిపేర్కొన్నారు.ఇందల్వాయి మండలం డొంకల్ గ్రామానికి చెందిన నానావత్ తులసి రామ్ అనారోగ్య సమస్యలతో.. హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శస్త్ర చికిత్స నిమిత్తం రూ.4.95 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు సూచించారు. దీంతో 4.95 లక్షలకు సంబంధించి ఎల్.ఓ.సి లెటర్ ను బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం అందజేశారు. ఈ మేరకు బాధిత కుటుంబ సభ్యులతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు

రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడల్లో మెరిసిన కామారెడ్డి పోలీస్ క్రీడాకారులు

జిల్లా పోలీస్ కార్యాలయం -- కామారెడ్డి

ఒక స్వర్ణం, ఎనిమిది కాంస్య పతకాలతో సత్తాచాటిన పోలీసులు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 10 (ప్రజాజ్యోతి)

విజేతలను అభినందించిన జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర

వరంగల్‌లో నిర్వహించిన 5వ తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడలు, క్రీడా పోటీలు--2026లో కామారెడ్డి జిల్లా పోలీసు సిబ్బంది అద్భుత ప్రతిభ కనబరిచి మొత్తం ఒక స్వర్ణం, ఎనిమిది కాంస్య పతకాలు సాధించి జిల్లా పోలీస్ శాఖకు గుర్తింపు తీసుకురాగా, పతకాలు సాధించిన క్రీడాకారులను జిల్లా పోలీస్ కార్యాలయానికి ఆహ్వానించిన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, వారిని ప్రత్యేకంగా అభినందించి, వారి క్రీడా ప్రతిభను ప్రశంసించారు. బ్యాడ్మింటన్‌లో భిక్కనూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన బి. లక్ష్మి మహిళల 40 ప్లస్ సింగిల్స్ విభాగంలో స్వర్ణ పతకం సాధించారు. డీఏఆర్ కామారెడ్డికి చెందిన ఎల్. బాబాగౌడ్, బి. లక్ష్మి 40 ప్లస్ మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో కాంస్య పతకం సాధించారు. ఖోఖోలో: బీర్కూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన డి. బుజ్జి కాంస్య పతకం సాధించారు. హ్యాండ్‌బాల్‌లో: డీఏఆర్ కామారెడ్డికి చెందిన ఎం. రేఖ, జి. శోభ, పిట్లం పోలీస్ స్టేషన్‌కు చెందిన కె. ప్రియాంక, బీర్కూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన బి. సవితారాణి, పెద్దకొడప్‌గల్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఫి. వాసవి కాంస్య పతకాలు సాధించారు.

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...!

పోలీస్ విధులు నిర్వహిస్తూనే క్రీడల పట్ల ఆసక్తి, అంకితభావంతో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించడం ఎంతో సంతోషకరమైన విషయం. ఉద్యోగ బాధ్యతలతో పాటు కుటుంబ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ క్రీడల్లోనూ ప్రతిభ చాటుకోవడం వారి పట్టుదలకు, కృషికి నిదర్శనం. వీరి విజయాలు ఇతర మహిళా పోలీసు సిబ్బందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయి. భవిష్యత్తులో జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని మరిన్ని పతకాలు సాధిస్తూ కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాను.



పతకాలు సాధించిన క్రీడాకారులందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను అని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె. నరసింహ రెడ్డి, డీఎస్పీలు గటుమాల్, ఉదయ భాస్కర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ సంపత్, ఆర్ఐలు సంతోష్ కుమార్, నవీన్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గౌడ కులస్తులపై నార్కోటిక్ అధికారుల వేధింపులు ఆపాలి



దాడులు ఆపకపోతే కల్లు దుకాణాలను మూసివేస్తాం

జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రంగోల్ల మురళీ గౌడ్ డిమాండ్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 10 (ప్రజా జ్యోతి) కామారెడ్డి గౌడ కులస్తులను లక్ష్యంగా చేసుకుని నార్కోటిక్ అధికారులు కల్లు దుకాణాలపై దాడులు నిర్వహిస్తూ ఇబ్బందులకు గురిచేయడం సరికాదని జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రంగోల్ల మురళీ గౌడ్ అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కల్లు దుకాణాల వద్ద అధికారుల దాడుల పేరుతో గౌడ కులస్తులను భయభ్రాంతులకు గురిచేయడం, వారి జీవనోపాధికి ఆటంకం కలిగించడం తగదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.సంప్రదాయంగా కల్లు వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న గౌడ కుటుంబాల పట్ల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలు జరిగితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, అయితే వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న గౌడ కులస్తులను అనవసరంగా వేధించకూడదని స్పష్టం చేశారు.కల్లు దుకాణాలపై అనవసర దాడులు, వేధింపులు వెంటనే నిలిపివేయాలని, లేనిపక్షంలో గౌడ కులస్తుల జీవనోపాధిని కాపాడుకునేందుకు కల్లు దుకాణాలను మూసివేసి నిరసన కార్యక్రమాలకు దిగుతామని హెచ్చరించారు. ఈ విషయంపై ప్రభుత్వం, సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి గౌడ కులస్తులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.గౌడ కులస్తుల ఆత్మగౌరవం, సంప్రదాయ వృత్తి, జీవనోపాధి పరిరక్షణ కోసం జై గౌడ ఉద్యమం నిరంతరం పోరాటం చేస్తుందని రంగోల్ల మురళీ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జై గౌడ ఉద్యమం జిల్లా ప్రధాన కార్యదర్శి అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్, మొగుళ్ల రామా గౌడ్, ఇందూరి సిద్ధా గౌడ్, బొంబోతుల సురేష్ గౌడ్, అధికం నర్సాగౌడ్,కామారెడ్డి నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'ఖేతీ బచావో అభియాన్'కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు



ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 10 లింగంపేట మండలోని నల్లమడుగు గ్రామంలో ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో ఖేతీ బచావో అభియాన్ అవగాహన సదస్సు నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ రైతులు రికి బదులుగా మొక్కజొన్న, పెసర, పొద్దుతిరుగుడు వంటి ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటల ఎంపిక చేసుకోవాలని తెలిపారు. సర్పంచ్ తహసీన్ షరీఫ్, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

షట్పల్లి గ్రామంలో రైతు అవగాహన సదస్సు



ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 10 లింగంపేట మండలంలోని శెట్టిపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై రైతులకు తగు సూచనలు చేశారు.?ప్రత్యామ్నాయ సాగు: ఎల్ నినో పరిస్థితుల దృష్ట్యా, లభ్యమయ్యే నీటి వనరులను బట్టి ఆరుతడి మరియు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని ఆయన సూచించారు. ?వ్యర్థాల నిర్వహణ వరి అవశేషాలను కాల్చడం వల్ల నేలలోని మిత్ర పురుగులు నశించిపోతాయని, కాబట్టి వాటిని నేలలో కలియ దున్నుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.?ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అట్టెం శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు, మరియు తదితర రైతులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత లక్ష్యంగా లింగంపేటలో కళాజాత అవగాహన కార్యక్రమం

ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 10 లింగంపేట మండలం కేంద్రంలోపర్యావరణ పరిరక్షణ మరియు ప్లాస్టిక్ నిషేధంపై ప్రజల్లో విస్తృతమైన అవగాహన కల్పించేందుకు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు లింగంపేట మండల కేంద్రంలో మంగళవారం జిల్లా కళాకారులు ఘనంగా కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణమే ధ్యేయంగా కళాకారులు పాటలు, ప్రచార గీతాల ద్వారా ప్రజలకు సందేశం అందించారు.చెట్ల పెంపకం,పర్యావరణ సమతుల్యత కోసం చెట్ల పెంపకం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ప్రస్తుత కాలంలో ఎల్ నినో ప్రభావం, దాని దుష్పరిణామాలు వంటి కీలక అంశాలపై అవగాహన కల్పించారు. కళాకారులు ఆలపించిన ప్రచార గీతాలు మరియు సందేశాత్మక పాటలు స్థానిక ప్రజలను ఎంతగానో,ఆకట్టుకున్నాయి.



క్యాసంపల్లిలో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



లబ్ధిదారులకు రూ.1,00,116 చొప్పున చెక్కుల అందజేత

కామారెడ్డి రూరల్, నవంబర్ 10 (ప్రజాజ్యోతి) కామారెడ్డి మండలం క్యాసంపల్లి గ్రామంలో ఈరోజు కళ్యాణలక్ష్మి పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా తోట ప్రమీల, కోరండ అంజమ్మలకు ప్రభుత్వం మంజూరు చేసిన ఒక్కొక్కరికి రూ.1,00,116 విలువైన చెక్కులను అందజేశారు. పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు ఆడపిల్లల వివాహాలకు అండగా నిలవడమే కళ్యాణలక్ష్మి పథకం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హేమబిందు, జీపీఓ బలరాం, కళ్యాణలక్ష్మి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ యువజన సంఘం స్వర్ణోత్సవ వేడుకల కరపత్రాల ఆవిష్కరణ



ప్రజా జ్యోతిలింగంపేట్ నవంబర్ 10 లింగంపేట్ మండల కేంద్రంలో రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం 50 ఏళ్ల స్వర్ణోత్సవ వేడుకలను పురస్కరించుకుని రూపొందించిన కరపత్రాలను మంగళవారం లింగంపేట్ మండల కేంద్రంలో సంఘం నాయకులుఆవిష్కరించారు.ఈ సందర్భంగానాయకులు మాట్లాడుతూ.. ఈ నెల 14న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం స్వర్ణోత్సవ వేడుకలను ఘనంగానిర్వహించనున్నట్లు తెలిపారు. సంఘం 50 ఏళ్లప్రస్థానాన్నిపురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ వేడుకలకు మండలంలోని ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు నెల్లూరి గంగారాం, ఆర్టీఐ రాష్ట్ర కార్యదర్శి లేగల రాజు తదితరులు పాల్గొన్నారు.

'ఖేతీ బచావో అభియాన్'కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 10 లింగంపేట మండలోని నల్లమడుగు గ్రామంలో ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో ఖేతీ బచావో అభియాన్ అవగాహన సదస్సు నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ రైతులు రికి బదులుగా మొక్కజొన్న, పెసర, పొద్దుతిరుగుడు వంటి ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటల ఎంపిక చేసుకోవాలని తెలిపారు. సర్పంచ్ తహసీన్ షరీఫ్, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.




ఆపదలో రక్తదానం

రక్తదానం ప్రాణ దానం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 10 (ప్రజాజ్యోతి) మానవత్వం చాటుకున్న జర్నలిస్టు సమయానికి రక్తం అందించడంతో బాధిత కుటుంబంలో ఆనందం కామారెడ్డి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్న గుర్తుతెలియని వ్యక్తికి అత్యవసరంగా రక్తం అవసరమని వైద్యులు సూచించడంతో స్పందించిన రవీందర్ మానవత్వాన్ని చాటుకున్నారు.బాధితుడికి రక్తం అత్యవసరమని వైద్యుల ద్వారా సమాచారం అందడంతో వెంటనే స్పందించిన రవీందర్ ఆసుపత్రికి చేరుకుని రక్తదానం చేశారు. సమయానికి రక్తం అందడంతో బాధితుడికి చికిత్స అందించేందుకు వైద్యులకు సహకారం లభించింది.తమ కుటుంబ సభ్యుడు ప్రమాదంలో చిక్కుకుని ప్రాణాపాయ స్థితిలో ఉన్న సమయంలో సమయానికి రక్తం అందించి ఆదుకున్న రవీందర్‌కు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మా ఆయనకు సమయానికి రక్తం అందించి ప్రాణాలు కాపాడేందుకు సహకరించారని వారు ఆనందం వ్యక్తం చేస్తూ భావోద్వేగానికి గురయ్యారు.ఈ విషయం తెలుసుకున్న కామారెడ్డి జిల్లా కు చెందిన విలేకరుల బృందం, ఓ పత్రిక కరస్పాండెంట్ రవీందర్‌ను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపింది.వృత్తి ఏదైనా ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే నిజమైన మానవత్వం. రక్తదానం మహాదానం అనే మాటకు నిలువెత్తు నిదర్శనంగా రవీందర్ చేసిన ఈ సేవ పలువురికి ఆదర్శంగా నిలుస్తోంది.

కాలభైరవ స్వామి ఆలయంలో సింధూర పూజలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 10 (ప్రజా జ్యోతి) రామాడి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి రామారెడ్డి గ్రామాలలో కొలువై ఉన్న పవిత్రమైన పుణ్యక్షేత్రం శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా స్వామివారికి సింధూర పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క పూజలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. తదుపరి మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో ప్రభు రామచంద్రం గుప్తా, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ, వంశీకృష్ణ, ఆలయ సేవకులు నాగరాజు భరత్, శాంతారావు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో 32 మంది బాలికలకు హెచ్‌పీవీ టీకాలు



ప్రజా జ్యోతిలింగంపేట్ నవంబర్10 లింగంపేట్: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో మంగళవారం 32 మంది బాలికలకు హెచ్‌పీవీ టీకాలు వేశారు. 9 నుంచి 14 ఏళ్ల వయస్సు గల బాలికలకు ఈ టీకాలు వేయడం ద్వారా భవిష్యత్తులో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ముప్పును 90 శాతం వరకు తగ్గించవచ్చని వైద్యాధికారి డాక్టర్ హిమబిందు తెలిపారు.బాలికల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఈ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి డివిజన్ సబ్‌యూనిట్ ఆఫీసర్ వెంకటనారాయణ, ప్రిన్సిపాల్ వాసంతి, సీహెచ్ఓ రమేష్‌తో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

అర్ధాంతరంగా అంతర్ధానమైన మానవీయ ప్రయోగం

జె.జె.సి.పి. బాబూరావు

రీసెర్చ్ స్కాలర్





కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 10 (ప్రజాజ్యోతి) ప్రముఖ కవి, రచయిత, విమర్శకుడు,అనువాదకుడు, హేతువాది, సామాజిక విశ్లేషకుడు సిద్ధార్థి సుభాష్ చంద్రబోస్ క్యాన్సర్ వ్యాధితో నవంబర్ 2 నాడు మరణించడం కడు విషాదకరం. సామాజిక సమరంలో గెలిచి నిలిచిన ఆయన క్యాన్సర్ వ్యాధి నుండి తప్పించుకోలేకపోయారు. ఆయన మరణాన్ని 'అర్ధాంతరంగా అంతర్ధానమైన మానవీయ ప్రయోగం'గా పేర్కొనవచ్చు. సిద్ధార్థి సుభాష్ చంద్రబోస్ కర్నూలు జిల్లా ఆళ్లగడ్డ సమీపంలోని 'లింగం దిన్నె' అనే గ్రామంలో జన్మించారు. ఆయన తన చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయి అనేక సంఘర్షణలకు లోనయ్యారు. ఆయన అనేక కష్టాలతో సహవాసం చేస్తూ వాటిని అధిగమిస్తూనే సామాజిక పోకడలను సునిశితంగా పరిశీలించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ అభ్యసించిన పిదప సివిల్ సర్వీస్ పరీక్షల కోసం కుస్తీలు పట్టారు. 2001 లో అసిస్టెంట్ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ (ఏసీటీఓగా) ఎంపికై క్రమంగా తిరుపతి లోని వాణిజ్య పన్నుల శాఖలో డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేస్తూనే సోషల్ మీడియాలో ముఖ్యంగా ఫేస్ బుక్ లో అత్యధిక ఫాలోవర్ లను కలిగి ఉండి సామాజిక, రాజకీయార్థిక అంశాలపై అనేక రచనలు చేశారు. ఫేస్ బుక్ లో తన పోస్టుల కోసం ఫాలోవర్స్ ఎదురుచూసేంత క్రేజీని సొంతం చేసుకున్నారు సిద్ధార్థి సుభాష్ చంద్రబోస్. ఫేస్ బుక్ లో ఫ్రెండ్స్ కాకున్ననూ, ఫాలోవర్స్ కాకున్ననూ ఆయన పేరుని సెర్చ్ చేసి వ్యాఖ్యానాలు చదివే వారు కోకొల్లలు ఉన్నారు. ముఖ్యంగా ఆయన రచనలు సామాజిక న్యాయానికి అద్దంపట్టే విధంగా ఉండేవి. తాను నమ్మిన ఆదర్శాల విషయంలోనూ మరియు తన రచనల విషయంలోనూ ఆయన ఏనాడు రాజీ పడలేదు. ఆయన తాను నిర్దేశించుకున్న ఆదర్శాలను తప్పకుండా ఆచరించారు. సామాజిక గమనశీలతకు గతితార్కిక వ్యాఖ్యానాలు వ్యక్తీకరించడంలో సిద్ధార్థి సుభాష్ చంద్రబోస్ కు మరెవరు సాటి రారు. ఒక దశలో ఆయన సంధించిన ఫేస్ బుక్ పోస్టుకి సంబంధించి జవాబుదారిగా వ్యవహరించాల్సిన అధికార ప్రభుత్వం దడుచుకుని కక్ష్య గట్టి ఆయనను సస్పెండ్ చేసింది. అయిననూ ఆయన ఏమాత్రం వెనకడుగు వేయకుండా తన రచనా ప్రస్థానాన్ని కొనసాగించి ఎందరికో ఆదర్శంగా నిలిచారు. 'భావస్వేచ్ఛను పరిపూర్ణంగా వినియోగించుకున్న మానవుడు'గా ఆయనను అభివర్ణించవచ్చు. కష్టాలలో ఉన్న పేదవారి సమస్యల పరిష్కారాల కోసం సిద్ధార్థి సుభాష్ చంద్రబోస్ సమాజంలో తనవంతు బాధ్యతగా నిరుపమాన కృషి చేశారు. ప్రభుత్వ ఉన్నత అధికారిగా విలాస జీవితాన్ని గడిపే అవకాశాలు ఉన్ననూ వాటన్నింటిని తోసివేసి సింప్లిసిటీకి ప్రాధాన్యత ఇచ్చి ఆయన సామాన్య మానవుడిగా జీవించారు. ప్రశంసలకు పొంగిపోవడం, విమర్శలకు కుంగిపోవడం లాంటివి ఆయన జీవితంలో ఏనాడు చోటుచేసుకోలేదు. సిద్ధార్థి సుభాష్ చంద్రబోస్ ను 'పరిపూర్ణ నూతన మానవుడు'గా అభివర్ణించవచ్చు. శాస్త్రవేత్తలు ప్రయోగశాలలో పరిమితమైన అంశాలపై ప్రయోగాలు చేస్తే ఆయన ఫేస్ బుక్ వేదికగా తన రాతలతో మొత్తంగా సమాజం పైననే ప్రయోగాలు చేశాడు. నా దృష్టిలో ఆయన ఒక గొప్ప 'సోషల్ సైంటిస్ట్'. ఆయన సమాజంపై ప్రయోగాలు చేయడమే కాకుండా క్యాన్సర్ వ్యాధి సోకిననూ ఏమాత్రం ధైర్యం కోల్పోకుండా తన శరీరంపై మందులు వాడకుండా నిష్టతో ప్రయోగాలు చేసి నాలుగు సంవత్సరాలు జీవించారు. ఏది ఏమైననూ ఇతరుల జీవితాల మెరుగుదల కోసం పరితపించిన సిద్ధార్థి సుభాష్ చంద్రబోస్ తన జీవితం దగ్గరకు వచ్చేసరికి 'నాకు ఏమి కాదు' అంటూ కొంత మొండిగా వ్యవహరించారు అని కొన్ని విమర్శలు ఉన్నాయి. అంతిమంగా 'ఆయన జీవితమే ఒక ప్రయోగశాలగా నిలిచింది' అని చెప్పవచ్చు.సిద్ధార్థి సుభాష్ చంద్రబోస్ మరణించాక ఆయన అంటే గిట్టని వారు, ఆయన రాతలు నచ్చని వారు, ఆయన అభిప్రాయాలను వ్యతిరేకించేవారు సంస్కారాన్ని మరిచి ఆయనపై ద్వేషపూరితమైన వ్యాఖ్యలు చేయడం ఏమాత్రం సహేతుకం కాదు. ఆయన మరణించిననూ ఆయన అక్షరాలు 'చైతన్యదీప్తి'ని మేల్కొల్పుతూనే ఉన్నాయి. అతి చిన్న వయసులోనే ఆయన మరణించడం తద్వారా సామాజిక అంశాలపై వ్యాఖ్యానించే 'గొప్ప అక్షర పోరాటయోధుడు'ని కోల్పోయినట్లుగా ఉంది. అంతిమంగా ఆయన మరణం సభ్య సమాజానికి తీరని లోటు. తుది శ్వాస దాకా తాను నమ్మిన విలువల కోసం, మెరుగైన సమాజం కోసం ... అంతిమంగా సమసమాజం కోసం కృషి చేసిన ఆయన ఆలోచనలను ముందుకు తీసుకువెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి కాగలదు. ఈ సందర్భంగా నేను ఆయనకు 'అక్షర నివాళులు' అర్పిస్తున్నాను.

జలసిరి పనులను వేగవంతం చేయాలి



ఎల్లారెడ్డి , నవంబరు 10(ప్రజా జ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో భూగర్భ జలాల పెంపునకు జలసిరి పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో తాహెరా బేగం అన్నారు. మంగళవారం ఎల్లారెడ్డి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో స్థానిక వివిధ గ్రామాల సర్పంచులతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఎంపీడీఓ తాహేరా బేగం మాట్లాడుతూ ప్రతీ ఇంటి వద్ద ఇంకుడు గుంత నిర్మించుకునేలా ప్రజలను ప్రోత్సహించాలని సూచించారు. గ్రామాల్లో వర్షపు నీటిని ఒడిసిపట్టేలా పంట కుంటల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.పశుగ్రాసం, వీబీజీరామ్‌జీ పథకం కింద పనులు చేసేందుకు ఆసక్తి చూపుతూ జాబ్ కార్డులు లేని వారికి వెంటనే కొత్త జాబ్ కార్డులు జారీ, చేయాలని కోరకు. గ్రామాల్లో కొత్తగా మంజూరైన విలేజ్ ఆర్గనైజేషన్ భవనాల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు.కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి



అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం

ఎల్లారెడ్డి, నవంబర్ -10(ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని 8 మండలాల పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పంచాయతీరాజ్ శాఖ అధికారులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ ఈఈ, డీఈ, ఏఈలతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ప్రధానంగా నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించారు. పెండింగ్‌లో ఉన్న రోడ్డు నిర్మాణ పనులు, స్వయం సహాయక సంఘాల భవనాల నిర్మాణ పురోగతి, అంగన్‌వాడీ భవనాలు, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణ పనుల స్థితిగతులను సమీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులకు పలు కీలక ఆదేశాలిచ్చారు.పెండింగ్‌లో ఉన్న రహదారి నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, మహిళా స్వయం శక్తి భవనాలు, అంగన్‌వాడీ భవనాలు, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కోరకు.కొత్తగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించిన అంచనా ప్రతిపాదనలను ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే సిద్ధం చేసి సమర్పించాలని – కొత్త పనులకు అవసరమైన ప్రభుత్వ అనుమతులు, నిధుల మంజూరు ప్రక్రియ వేగవంతం అయ్యేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. గత 3–4 సంవత్సరాలుగా పనులు దక్కించుకుని ఇప్పటివరకు ప్రారంభించని కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి. నిబంధనల ప్రకారం వారి ఒప్పందాలను రద్దు చేసి, పనులు చేపట్టేందుకు ఆసక్తి ఉన్న ఇతర కాంట్రాక్టర్లకు అప్పగించాలని నియోజకవర్గ అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం, జాప్యాన్ని ఎంతమాత్రం సహించేది లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను త్వరితగతిన అందించడమే లక్ష్యంగా అధికారులు పూర్తి బాధ్యతతో పనిచేయాలని, ప్రతి పనిపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు.

పాఠశాల స్థాయిలో ఘనంగా 'హక్కులు - బాధ్యతలు, రాజ్యాంగ విలువలు' అవగాహన సదస్సు



మోర్తాడ్,నవంబర్10(ప్రజాజ్యోతి): రాజ్యాంగాన్ని గౌరవిస్తూ, బాధ్యతలతో కూడిన క్రమశిక్షణతోనే ఉజ్వల భవిష్యత్తు: సర్పంచ్ పుప్పాల నరేష్ పిలుపు. విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదిగి గ్రామానికి, దేశానికి మంచి పేరు తేవాలి: సర్పంచ్ పుప్పాల నరేష్మంగళవారం రోజు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో "హక్కులు – బాధ్యతలు మరియు రాజ్యాంగ విలువలు – పౌరుల సమానత్వం" అనే అంశంపై ప్రత్యేక అవగాహన సదస్సును ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సదస్సును ఉద్దేశించి సర్పంచ్ (న్యాయవాది) పుప్పాల నరేష్ మాట్లాడుతూ.. మనకు రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు బాధ్యతలు కూడా ఎంతో ముఖ్యమైనవని, ఎట్టి పరిస్థితుల్లోనూ బాధ్యతలను విస్మరించకూడదని స్పష్టం చేశారు. రాజ్యాంగానికి కచ్చితంగా గౌరవం ఇస్తూ, దానికనుగుణంగా రాజ్యాంగానికి లోబడి జీవించాలని పిలుపునిచ్చారు. నేటి బాలబాలికలే రేపటి భావి భారత పౌరులుగా చక్కగా తయారవ్వాలంటే కేవలం రాజ్యాంగాన్ని అనుసరిస్తూ, క్రమశిక్షణతో మెదులుకోవాలని హితవు పన్నారు. మంచి నడవడికతో ఉన్నత చదువులు చదివి, భవిష్యత్తులో గొప్ప వ్యక్తులుగా తయారై తమకూ, తమ తల్లిదండ్రులకు మంచి పేరు సంపాదించుకోవాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా, మన గ్రామానికి మంచి పేరు తెచ్చి, దేశంలోనే మన గ్రామం ఆదర్శంగా నిలిచేలా మీ వంతు కీర్తిని తీసుకురావాలని విద్యార్థులను ఉత్సాహపరిచారు. విద్యార్థులు రాజ్యాంగ విలువలను అలవర్చుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో దేశభక్తిని, సామాజిక స్పృహను పెంపొందించడంలో ఎంతగానో దోహదపడుతుందని తెలియజేస్తూ సదస్సును ముగించారు.సర్పంచ్ పుప్పాల నరేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హెచ్ఎం, ఎంఈఓ సమ్మిరెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి బాస నరేందర్, ఉపసర్పంచ్ సదానంద్, పాలకవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు , గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్

ఇందల్వాయి (ప్రజా జ్యోతి) నవంబర్. 10 ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభించడం జరిగింది జల జీవన్ ఉమెన్ ఎంపవర్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ లోకాని గంగమణి గంగారం మరియు ఉప సర్పంచ్ మోత్కూరి శ్రీనివాస్ గౌడ్ వార్డ్ మెంబర్ జోగు స్రవంతి ఆధ్వర్యంలో గ్రామంలో కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో కుట్టు శిక్షణ కార్యక్రమం ఉద్దేశిస్తూ గ్రామ సర్పంచ్ గారు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి మహిళ కుటుంబ శిక్షణ తీసుకోవాలని ఈ శిక్షణ ద్వారా మహిళ అభివృద్ధి పెంపొంది విధంలో తోడ్పడుతుంది కావున ప్రతి ఒక్క మహిళ ఈ శిక్షణ ద్వారా వాళ్ళ జీవన అభివృద్ధి పెంపొందించుకునే విధంగా సహాయపడుతుందని గ్రామంలో ప్రతి ఒక్క మహిళ ఈ కుట్టు శిక్షణ కేంద్రం లో శిక్షణ తీసుకోవాలని మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో జలజీవన్ మరియు ఉమెన్ ఎంపవర్మెంట్ సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ వెంకటలక్ష్మి ట్రైనర్ జోగు కవిత మరియు గ్రామ వివో ఏ భాగ్య శైలజ లో గ్రామ మహిళలు పాల్గొన్నారు



కోటల్‌పల్లిలో కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటు

వేలాడుతున్న విద్యుత్ తీగల సమస్యకు పరిష్కారం.

ప్రజల భద్రతే లక్ష్యంగా చర్యలు



కామారెడ్డి రూరల్, నవంబర్ 10 (ప్రజాజ్యోతి) కామారెడ్డి మండలం కోటల్‌పల్లి గ్రామంలో ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న వేలాడుతున్న విద్యుత్ తీగల సమస్యకు పరిష్కారం చూపుతూ గ్రామ సర్పంచ్ ఆకుల శ్యాం కుమార్, ఉప సర్పంచ్ బచ్చగారి గోపాల్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. గ్రామంలో పాత విద్యుత్ స్తంభాలను తొలగించి, వాటి స్థానంలో నూతనంగా ఎత్తైన, పెద్ద విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయించారు.గ్రామంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ తీగలు కిందకు వేలాడుతూ ప్రజలకు ప్రమాదకరంగా మారడంతో పాటు రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఈ సమస్యను గుర్తించిన గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. ఈ పనులతో వేలాడుతున్న విద్యుత్ తీగల సమస్యకు పరిష్కారం లభించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామంలో మౌలిక సదుపాయాల మెరుగుదలకు నిరంతరం కృషి చేస్తామని సర్పంచ్ ఆకుల శ్యాం కుమార్ తెలిపారు.

చిన్నమల్లారెడ్డిలో ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వెలుగులు

పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం.

లబ్ధిదారుల నూతన గృహాల్లో పండుగ సంబరాలు



కామారెడ్డి రూరల్, నవంబర్ 10 (ప్రజాజ్యోతి)కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నూతన గృహాల్లో దీపావళి పండుగ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఎన్నో ఏళ్లుగా సొంతింటి కలను సాకారం చేసుకోవాలని ఎదురుచూసిన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంత గూడు లభించడంతో వారి ఇళ్లలో ఈ దీపావళి పండుగ ప్రత్యేక ఆనందాన్ని నింపింది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, ప్రజాప్రతినిధులు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నూతన గృహాలకు వెళ్లి కుటుంబ సభ్యులతో కలిసి దీపాలు వెలిగించి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. లబ్ధిదారుల కుటుంబాలతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ పండుగ సంబరాల్లో భాగస్వాములయ్యారు. కొత్త ఇంటిలో మొదటిసారిగా దీపావళి జరుపుకోవడం తమకు ఎంతో సంతోషంగా ఉందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల పథకం పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేస్తూ వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోందని అన్నారు. ఇల్లు అనేది కేవలం నాలుగు గోడల నిర్మాణం మాత్రమే కాదని, అది ప్రతి పేద కుటుంబానికి ఆత్మగౌరవం, భద్రత, భరోసా కల్పించే చిరునామా అని పేర్కొన్నారు. సొంతింటిలో కుటుంబ సభ్యులతో కలిసి పండుగలు జరుపుకోవడం ప్రతి ఒక్కరికీ ఎంతో ప్రత్యేకమని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్లతో పేద కుటుంబాల జీవితాల్లో వచ్చిన మార్పు ఈ దీపావళి వేడుకల్లో స్పష్టంగా కనిపించిందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందినప్పుడే వాటి లక్ష్యం నెరవేరుతుందని పేర్కొన్నారు. లబ్ధిదారుల ఇళ్లలో దీపాలు వెలిగిస్తూ వారితో కలిసి పండుగ జరుపుకోవడం గ్రామంలో సంతోషకరమైన వాతావరణాన్ని నెలకొల్పింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బీమాయల లక్ష్మి రాజు, ఉప సర్పంచ్ కమ్మరి స్వప్న లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యదర్శి రాజేందర్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం




పబ్లిక్ హెల్త్ అండ్ మున్సిపల్ ఇంజనీరింగ్

ఈఎన్ సీ సాయప్ప రెడ్డితో ఎమ్మెల్యే మదన్ మోహన్ భేటీ

ఎల్లారెడ్డి, నవంబర్ -10(ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి పట్టణాన్ని అన్ని రంగాల్లో ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. పట్టణంలో చేపట్టాల్సిన అభివృద్ధి, సుందరీకరణ పనులపై పబ్లిక్ హెల్త్ అండ్ మున్సిపల్ ఇంజనీరింగ్ ఈఎన్ సీ సాయప్ప రెడ్డితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు పట్టణంలో నూతన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు, పాత డ్రైనేజీ వ్యవస్థ మరమ్మతులు,రహదారుల విస్తరణ, సీసీ రోడ్లు, బీటీ రోడ్ల నిర్మాణం,తాగునీటి సరఫరా వ్యవస్థ మెరుగుదల, పారిశుద్ధ్య నిర్వహణ, చెత్త సేకరణ వ్యవస్థ బలోపేతం, పార్కులు, సుందరీకరణ మరియు మౌలిక సదుపాయాల కల్పన పట్టణ ప్రజలకు దీర్ఘకాలికంగా ఉపయోగపడే విధంగా ప్రణాళికలు రూపొందించాలని, ప్రతిపాదిత పనులకు త్వరితగతిన అంచనాలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని, నిధుల మంజూరుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.పట్టణ అభివృద్ధిలో ఎలాంటి రాజీ లేకుండా నాణ్యతతో పనులు పూర్తి చేయాలని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

ప్రశస్త్ 2.0 పై ప్రధానోపాధ్యాయులకు అవగాహన శిక్షణ





ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 10 లింగంపేట మండల వనరుల కేంద్రం (వీ=జ) ఆధ్వర్యంలో ప్రశస్త్ 2.0 గ్రూూూూ 2.0) స్క్రీనింగ్ 1, 2పై మండలంలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి అంజల్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులను ప్రాథమిక దశలోనే గుర్తించి, వారికి అవసరమైన విద్యా సహాయాన్ని అందించడం ప్రతి ఉపాధ్యాయుడి బాధ్యత అని అన్నారు. ఈ లక్ష్య సాధనలో ప్రశస్త్ 2.0 ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. శిక్షణలో రిసోర్స్ పర్సన్లు మణికంఠ, మౌనిక, విక్రమ్‌లు ప్రశస్త్ 2.0 లక్ష్యాలు, ప్రాధాన్యత, స్క్రీనింగ్ విధానం, ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులను గుర్తించే పద్ధతులు, ఆన్‌లైన్ పోర్టల్‌లో విద్యార్థుల వివరాల నమోదు తదితర అంశాలపై ప్రధానోపాధ్యాయులకు వివరించారు. అనంతరం బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వహీద్ సిద్దిఖీ, మోతె పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను గుర్తించి, వారికి తగిన ప్రోత్సాహం, సహాయ సహకారాలు అందించాలని సూచించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో లింగంపేట మండలంలోని అన్ని యాజమాన్యాలకు చెందిన సుమారు 80 మంది ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులను గుర్తించి, వారికి సమాన విద్యా అవకాశాలు కల్పించడంతో పాటు సమ్మిళిత విద్యను బలోపేతం చేయడమే ప్రశస్త్ 2.0 ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

ఆయిల్ పామ్ రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 10 (ప్రజాజ్యోతి)ఎల్‌నినో వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆయిల్ పామ్ రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలిఆయిల్ పామ్ సాగులో నీటి యాజమాన్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి -- జిల్లా ఉద్యాన శాఖ అధికారి జ్యోతి మద్నూర్ మండలం చిన్న ఎక్లారా గ్రామంలో ఎల్‌నినో వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఆయిల్ పామ్ సాగు పద్ధతులు, పంట యాజమాన్య మెళకువలు, ప్రభుత్వ రాయితీలపై రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ శాఖ అధికారి జ్యోతి ముఖ్య అతిథిగా హాజరై రైతులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ శాఖ అధికారి జ్యోతి మాట్లాడుతూ, ప్రస్తుత ఎల్‌నినో ప్రభావంతో ఉష్ణోగ్రతలు పెరగడం, వర్షపాతం తగ్గడం, నీటి లభ్యతలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశాలు ఉన్నందున రైతులు పంటల సాగులో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఆయిల్ పామ్ తోటల్లో నీటి యాజమాన్యానికి ప్రాధాన్యతనిస్తూ, అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా, సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు.ఆయిల్ పామ్ తోటల్లో బిందు సేద్యం ద్వారా అవసరమైన మేరకు నీటిని అందించాలని, మొక్కల చుట్టూ తేమ నిల్వ ఉండేందుకు మల్చింగ్ చేపట్టాలని, కలుపు మొక్కలను నియంత్రించాలని సూచించారు. ఎండ తీవ్రత నుంచి మొక్కలను రక్షించడంతో పాటు, సిఫార్సు చేసిన మోతాదులో ఎరువులు వినియోగించాలని, మొక్కల ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని వివరించారు. మొక్కల పెరుగుదల, పూత, కాయల అభివృద్ధి, గెలల దిగుబడి పెంపునకు అనుసరించాల్సిన శాస్త్రీయ యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు అర్హులైన రైతులకు మొక్కల సరఫరా, బిందు సేద్యం పరికరాలపై రాయితీలు, పంట నిర్వహణకు ప్రోత్సాహకాలు అందిస్తోందని తెలిపారు. ముఖ్యంగా ఆయిల్ పామ్ తోటల నిర్వహణకు ఒక ఎకరానికి సంవత్సరానికి రూ.4,200 చొప్పున నిర్వహణ రాయితీ అందిస్తున్నట్లు వివరించారు. రైతులు ప్రభుత్వ రాయితీలను సద్వినియోగం చేసుకుని ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ జగదీష్ చంద్రబాబు మాట్లాడుతూ, ఆయిల్ పామ్ సాగులో రైతులు శాస్త్రీయ పద్ధతులను పాటించాలని, ఉద్యాన శాఖ మరియు కంపెనీ అధికారులు అందించే సాంకేతిక సూచనలను అనుసరించాలని తెలిపారు. నాణ్యమైన దిగుబడి సాధించాలంటే సరైన సమయంలో తోటల నిర్వహణ చేపట్టడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉద్యాన శాఖ అధికారులు, మద్నూర్ మండల వ్యవసాయ అధికారి, హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ సిబ్బంది, ఉద్యాన శాఖ సిబ్బంది మరియు సుమారు 50 మంది రైతులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ

కాకిపల్లి వెంకటరమణారెడ్డి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 10 (ప్రజాజ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలోని అన్నారం రైతు వేదిక తెలంగాణలో మంగళవారం కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి, రామారెడ్డి మండల తాసిల్దార్ ఉమలత కల్యాణాలక్ష్మి మరియు షాధిమభారక్ యొక్క మొత్తం చెక్కులు అన్నారం 01, గుడుగుమరి తండా 01, మద్దికుంట 03, రెడ్డి పెట్ 02, బట్టు తాండ 01, ఈ యొక్క గ్రామాలకు సంబంధించిన లబ్ధిదారులకు చెక్కులను అందజేయడం జరిగింది.

రామారెడ్డి పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనికి



కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 10 (ప్రజాజ్యోతి) కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్ వార్షిక తనిఖీలలో భాగంగా రామారెడ్డి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి సమగ్రంగా తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులు, స్టేషన్ నిర్వహణ, సిబ్బంది విధుల నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కేసుల దర్యాప్తులో నాణ్యత, పారదర్శకత పాటించాలని, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు.అలాగే శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని,విధుల పట్ల బాధ్యతా యుతంగా వ్యవహరించాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ గౌడ్,రామారెడ్డి ఎస్ఐ టి. మురళి, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులైన ఓటర్లు ఈ నెల 21వ తేదీలోగా ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించాలి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 10 (ప్రజాజ్యోతి) ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లు లేని వారికి తుది జాబితాలో పేరు చేర్చుకునేందుకు మరో అవకాశం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో అదనపు జిల్లా వి. విక్టర్ మాట్లాడుతూ, ఎన్యూమరేషన్ ఫారాలు జారీ చేసినప్పటికీ గైర్హాజరు కావడం, నివాసం మారడం తదితర కారణాలతో ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు కాని అర్హులైన ఓటర్లకు తుది ఓటర్ల జాబితాలో తమ పేర్లను చేర్చుకునేందుకు భారత ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించిందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అర్హులైన ఓటర్లు తమ పేర్లను తుది ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవడానికి సంబంధిత బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు), సహాయ ఎన్నికల నమోదు అధికారులు (ఏఈఆర్ఓలు), ఎన్నికల నమోదు అధికారులను (ఈఆర్ఓలు) సంప్రదించి నిర్దేశించిన విధానంలో ఎన్యూమరేషన్ ఫారాలను సమర్పించాలని సూచించారు. ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఉండేలా ఎన్నికల సంఘం కల్పించిన ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఈ నెల 21.11.2026 లోపు దరఖాస్తులను సమర్పించి ఓటరు జాబితాలో తమ పేర్ల నమోదును నిర్ధారించుకోవాలని అదనపు జిల్లా ఎన్నికల అధికారి కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి, ఎన్నికల సూపరింటెండెంట్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ కాంస్య విగ్రహ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

మున్సిపల్ సిబ్బందికి వినతిపత్రం అందజేసిన అంబేద్కర్ సంఘం సభ్యులు



ఎల్లారెడ్డి, నవంబర్ -10(ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి పట్టణ చౌరస్తాలో గతంలో తొలగించిన అంబేద్కర్ విగ్రహం స్థలంలో నూతన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ అంబేద్కర్ యువజన సంఘ నాయకులు మున్సిపల్ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. అంబేద్కర్ సర్కిల్ కొరకు సరిపడా స్థలాన్ని వదలాలని, విగ్రహ ఏర్పాటు కొరకు గద్దె నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించాలని వారు వినతిపత్రంలో కోరారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ఎల్లారెడ్డి మండల అధ్యక్షుడు మేతరి అమృతరావు, ప్రధాన కార్యదర్శి కునులకంటి సాయిలు, కోశాధికారి కర్రోళ్ల మొగులయ్య, పట్టణ అధ్యక్షుడు ఎర్రోళ్ల ఎల్లుబాబు, ఎల్లారెడ్డి డివిజన్ అధ్యక్షులు మర్లు సాయిబాబు, డివిజన్ ప్రధాన కార్యదర్శి రోడ్డ సాయిబాబా, డివిజన్ ఉపాధ్యక్షుడు డాక్టర్ సాయిలు, సాతెల్లి గ్రామ అధ్యక్షుడు సాయన్న, అడవి లింగాల అధ్యక్షుడు కోరన్ శ్రీనివాస్, సదల్పూర్ కు చెందిన సంజీవరావు, కొక్కొండ ముత్యం, వెల్లుట్ల చిరంజీవి, నాగరాజు, సాయిలు తదితర మండల నాయకులు పాల్గొన్నారు.

కంటి వెలుగులు నింపుతున్న బీర్కూర్ లయన్స్ క్లబ్



39 మందికి కంటి పరీక్షలు.. 11 మందికి ఆపరేషన్ల కోసం రిఫర్

బీర్కూర్, నవంబర్ 10 (ప్రజాజ్యోతి): గ్రామీణ ప్రజలకు కంటి వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో బీర్కూర్ లయన్స్ క్లబ్ నిర్వహిస్తున్న ఉచిత కంటి పరీక్షల కార్యక్రమం కొనసాగుతోంది. ఈ క్రమంలో సోమవారం నిర్వహించిన కంటి పరీక్షల్లో 39 మంది పేషెంట్లకు వైద్య పరీక్షలు నిర్వహించగా, 11 మందిని కంటి ఆపరేషన్ల కోసం బోధన్ లయన్స్ ఆసుపత్రికి రిఫర్ చేశారు. కంటి వైద్య సహాయకులు సతీష్ ఆధ్వర్యంలో ఈ పరీక్షలు నిర్వహించారు. కంటి సమస్యలను ముందుగానే గుర్తించి అవసరమైన చికిత్స అందించేందుకు లయన్స్ క్లబ్ చేపడుతున్న సేవలను గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు.
ఈ కార్యక్రమంలో సీనియర్ లయన్ మేకల విఠల్, లయన్స్ జోన్ చైర్మన్ సితలె రమేష్, లయన్ సభ్యుడు మేరు భరత్, గ్రామ యువకులు శ్రీకాంత్, అశోక్, నరేందర్, కిషోర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగ పిల్లలకు ఫిజియోథెరపీ శిబిరం



ప్రజాజ్యోతి,లింగంపేట్ నవంబర్ 10 లింగంపేట: మండల కేంద్రంలోని మంగళవారం ప్రత్యేక అవసరాలు కలిగిన (జఔూచీ) పిల్లల కోసం ఫిజియోథెరపీ శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో దివ్యాంగ పిల్లలకు అవసరమైన ఫిజియోథెరపీ సేవలు అందించి, వారి శారీరక అభివృద్ధికి తోడ్పాటునందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏంఈవో అంజల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల తల్లిదండ్రులు నిరాశ చెందకుండా, పిల్లల ఆరోగ్యం, శారీరక వికాసంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకొని పిల్లల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సవిత ఐఈఆర్పిలు, అశ్విని, మోహన్, సిఆర్పి సంగగౌడ్, ఎస్టీటీ మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

జల్లిపల్లి వద్ద రోడ్డు ప్రమాదం.. పలువురికి గాయాలు



ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 10 లింగంపేట్ మండలంలోని జల్లిపల్లి గేటు సమీపంలో ఆటో, బైక్ ఢీకొన్న ఘటనలో పలువురికి గాయాలయ్యాయి. ఎల్లారెడ్డి వైపు నుంచి వస్తున్న ఆటోను మూలమలుపు వద్ద ఎదురుగా వచ్చిన బైక్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న గాండ్ల హరీష్ ఎగిరి రోడ్డుపక్కన ఉన్న బండరాయిని ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు.వెంటనే స్పందించిన స్థానికులు క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం కామారెడ్డి ఆసుపత్రికి తరలించారు. ఆటోలో ప్రయాణిస్తున్న వారికి స్వల్ప గాయాలయ్యాయి. జల్లిపల్లి గేటు సమీపంలోని మూలమలుపు వద్ద తరచూ ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతో వాహనదారులు అప్రమత్తంగా, వేగ నియంత్రణతో ప్రయాణించాలని స్థానికులు సూచిస్తున్నారు.

ఎల్నినో ప్రభావం ఎండిపోయిన వరి పొలాల పరిశీలన



ఏఈఓ రాకేష్ మినుకుల

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 10 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండలం ఇస్సన్నపల్లి గ్రామంలో ఎల్నినో ప్రభావంతో భూగర్భ జలమట్టాలు తగ్గిపోవడంతో నీటి లభ్యత లేక ఎండిపోయిన వరి పొలాలను వ్యవసాయ విస్తరణ అధికారి రాకేష్ క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా పంట నష్టానికి గల కారణాలను పరిశీలించి, రైతుల నుంచి వివరాలు సేకరించారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగులో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దోకి లచ్చయ్య, మరియు వార్డు సభ్యులు శ్రీనివాస్, బాలయ్య,కన్నపురం బలమల్లు, పిప్పరి లింబద్రి, జిపిఓ స్వామి,
గ్రామ రైతులు పాల్గొన్నారు.



‘ఇట్లు అర్జున’ ఈవెంట్‌లో రామ్ చరణ్ టంగ్ స్లిప్.. ‘కాకా’ మూవీపై బిగ్ అప్‌డేట్!


మహేష్ రెడ్డి తనయుడు అనీష్ హీరోగా టాలీవుడ్‌కు పరిచయం అవుతున్న చిత్రం ‘ఇట్లు అర్జున’. మహేష్ ఉప్పల దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు వెంకీ కుడుముల నిర్మాతగా వ్యవహరిస్తుండగా.. కింగ్ నాగార్జున సమర్పిస్తున్నారు. అనస్వర రాజన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీ ప్రమోషన్స్‌ను చిత్ర బృందం జోరుగా నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ఇటీవల హైదరాబాద్‌లో గ్రాండ్‌గా మ్యూజికల్ కాన్సర్ట్ నిర్వహించారు. ఈ వేడుకకు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ముఖ్య అతిథిగా హాజరై చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. అయితే ఈ కార్యక్రమంలో చరణ్ చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ‘ఇట్లు అర్జున’ సినిమాలో హీరో అనీష్ మూగవాడి పాత్రలో కనిపించనున్నారు. ఈ విషయాన్ని ప్రస్తావించిన రామ్ చరణ్.. తన కెరీర్‌లో ఎంతో ప్రత్యేకంగా నిలిచిన ‘రంగస్థలం’ సినిమాను గుర్తుచేసుకున్నారు. “రంగస్థలం సినిమాలో నేను చేసిన మూగవాడి పాత్ర కంటే.. ఈ సినిమాలో అనీష్ చేస్తున్న మూగవాడి క్యారెక్టర్ ఇంకా పెద్ద హిట్ అవ్వాలి” అంటూ మనస్ఫూర్తిగా కోరుకున్నారు. అయితే ఇక్కడే చరణ్ నోటి నుంచి చిన్న పొరపాటు దొర్లింది. ‘రంగస్థలం’ సినిమాలో ఆయన పోషించిన చిట్టిబాబు పాత్రకు వినికిడి లోపం ఉంటుంది. అంటే ఆ పాత్ర చెవిటిది కానీ మూగది కాదు. అయితే ప్రసంగం మధ్యలో ఫ్లోలో చరణ్ మూగవాడి పాత్ర అంటూ పేర్కొనడంతో అభిమానులు ఈ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. సరదాగా మీమ్స్ కూడా చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్ అనస్వర రాజన్ గురించి కూడా రామ్ చరణ్ ప్రత్యేకంగా మాట్లాడారు. ఆమె నటన అద్భుతంగా ఉందని ప్రశంసించారు. భవిష్యత్తులో టాలీవుడ్‌లో ఆమె మంచి స్థాయికి చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ‘ఇట్లు అర్జున’ సినిమాలో అనీష్, అనస్వర రాజన్ మధ్య వచ్చే సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటాయని, ఇద్దరి మధ్య కెమిస్ట్రీ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని చరణ్ అభిప్రాయపడ్డారు.అనస్వర రాజన్ ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బాబీ కొల్లి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ యాక్షన్ డ్రామా ‘కాకా’లోనూ నటిస్తున్నారు. ఈ విషయాన్ని ప్రస్తావించిన రామ్ చరణ్.. తన తండ్రి చిరంజీవిని గుర్తుచేసుకుంటూ సరదాగా వ్యాఖ్యానించారు. “అనస్వర మా నాన్నగారి ‘కాకా’ సినిమాలో కూడా అద్భుతమైన పాత్ర చేస్తోంది. అయితే మా నాన్నగారిలాగా ‘చిరు లీక్స్’ పేరుతో నేను ఆమె క్యారెక్టర్ ఏంటనేది ఇప్పుడే లీక్ చేయను” అంటూ నవ్వులు పూయించారు. ఇక ‘కాకా’ సినిమా విజయంపై రామ్ చరణ్ తన నమ్మకాన్ని వ్యక్తం చేశారు. “ఈ సంక్రాంతికి ‘కాకా’ సినిమాతో మేం పక్కాగా బ్లాక్‌బస్టర్ కొడుతున్నాం” అంటూ ఎంతో కాన్ఫిడెంట్‌గా చెప్పారు. దీంతో అక్కడున్న మెగా అభిమానులు కేరింతలు, అరుపులతో సందడి చేశారు.

వరుస సినిమాలతో విజయ్ సేతుపతి బాక్సాఫీస్ దండయాత్ర.. రెండు నెలల్లో రెండు చిత్రాలు..!



‘బత్తా’ సినిమా విజయంతో మంచి జోష్‌లో ఉన్న కోలీవుడ్ స్టార్ హీరో, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి ఇప్పుడు వరుస చిత్రాలతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆయన.. ఇకపై బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో థియేటర్లలో సందడి చేయబోతున్నారు. ఇప్పటికే ఆయన నటిస్తున్న పలు క్రేజీ ప్రాజెక్టులు విడుదలకు సిద్ధమవుతుండగా, మరికొన్ని చిత్రాలు నిర్మాణ దశలో ఉన్నాయి. ముఖ్యంగా రాబోయే కొన్ని నెలల్లో విజయ్ సేతుపతి సినిమాలు వరుసగా ప్రేక్షకుల ముందుకు రానుండటంతో అభిమానుల్లో ఆసక్తి పెరుగుతోంది. విజయ్ సేతుపతి నటించిన క్రైమ్ థ్రిల్లర్ ‘ట్రైన్’ ముందుగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రముఖ దర్శకుడు మిస్కిన్ తెరకెక్కించిన ఈ చిత్రంపై ఇప్పటికే మంచి అంచనాలు నెలకొన్నాయి. డిసెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమాను గ్రాండ్‌గా విడుదల చేసేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నారు. మిస్కిన్ తనదైన ప్రత్యేకమైన మేకింగ్ స్టైల్‌తో ఈ సినిమాను రూపొందించినట్లు తెలుస్తోంది. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రం విజయ్ సేతుపతి అభిమానులకు ఎలాంటి అనుభూతిని అందిస్తుందో చూడాలి. ‘ట్రైన్’ విడుదలైన కొద్ది వారాలకే విజయ్ సేతుపతి మరో సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. దర్శకుడు త్యాగరాజన్ కుమారరాజా తెరకెక్కిస్తున్న ‘పాకెట్ నావెల్’ (ఫ్రాశ్నెనవ్ చీశీజవశ్రీ) చిత్రాన్ని పొంగల్ కానుకగా జనవరి 14న విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. విభిన్నమైన కథాంశాలతో సినిమాలు రూపొందించే త్యాగరాజన్ కుమారరాజా, విజయ్ సేతుపతి కాంబినేషన్‌పై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ఇలా డిసెంబర్, జనవరి నెలల్లో వరుసగా రెండు సినిమాలు విడుదల కానుండటం విశేషం. ఇక విజయ్ సేతుపతి కెరీర్‌లో మరో కీలకమైన ప్రాజెక్ట్ ‘స్లమ్‌డాగ్ 33 టెంపుల్ రోడ్’ (ఫ్రాశ్రీబఎఒశీస్త్ర 33 ఎవఎజూశ్రీవ =శ్రీఒ). డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాకు సంబంధించిన డిజిటల్ స్ట్రీమింగ్ హక్కుల విషయంలో ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియోతో చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. ఈ డీల్ త్వరలోనే కొలిక్కి వస్తే, సినిమాను 2027 ఫిబ్రవరిలో థియేటర్లలో విడుదల చేయాలని చిత్ర బృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది. పూరి జగన్నాథ్ మార్క్ యాక్షన్, విజయ్ సేతుపతి నటన కలిస్తే సినిమా ఎలా ఉండబోతుందనే ఆసక్తి అభిమానుల్లో కనిపిస్తోంది. మరోవైపు విజయ్ సేతుపతి నటిస్తున్న ‘ఇంజి వెల్లం’ సినిమా విడుదల తేదీపై కూడా చర్చ జరుగుతోంది.

రాజమౌళి వారణాసి.. తెలుగు రాష్ట్రాల్లో భారీ డీల్..!



రాజమౌళి–మహేశ్ బాబు కాంబోలో వస్తోన్న మోస్ట్ అడ్వెంచరస్ అండ్ అవైటేడ్ మూవీ వారణాసి. ఈ మూవీలో బాలీవుడ్ భామ ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా కనిపించనుంది. ఇప్పటికే రిలీజైన పోస్టర్స్, గ్లింప్స్ వారణాసిపై అభిమానుల్లో భారీ ఆశలు పెంచేశాయి. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ ఏడాది చివరికీ షూట్ ముగించేలా ప్లాన్ చేస్తున్నారు దర్శకధీరుడు. ఈ నేపథ్యంలోనే వారణాసికి సంబంధించి ఓ క్రేజీ టాక్ నెట్టింట వైరల్‌గా మారింది. ఈ మూవీ థియేట్రికల్ రైట్స్ కోసం భారీ డీల్ కుదిరిందని తెలుస్తోంది. తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర భాషలకు సంబంధించిన థియేట్రికల్ రైట్స్ భారీ ధరకు అమ్ముడైనట్లు సమాచారం. ఈ మూవీ హక్కులను ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ దాదాపు రూ.290 కోట్ల రికార్డ్ ధరకు సొంతం చేసుకున్నారని టాలీవుడ్ లేటెస్ట్ టాక్. అయితే దీనిపై ఎలాంటి అఫీషియల్ ప్రకటనైతే రాలేదు.భాషలు నేర్చుకోండి కాగా.. ఈ చిత్రాన్ని 2027, ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నారు. ఈ చిత్రంలో మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్ర పోషిస్తున్నారు. రాజమౌళి చెప్పిన ప్రకారం ‘వారణాసి’లో రాముడు జీవించిన త్రేతాయుగం సీన్స్ కూడా ఉండనున్నాయి. ఇందులో భాగంగా మహేశ్.. శ్రీరాముడిగానూ కనిపించనున్నాడు.

పింక్ శారీలో శ్రీనిధి శెట్టి పరువాల జాతర.. ఫొటోలు చూస్తే ఫిదా అవ్వాల్సిందే!



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967